జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
విలేకరులు కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
కొత్తవారికి అవకాశం కల్పించబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944, 8919820678
Sneha

సంపుటి 4 సంచిక 152 | హైదరాబాద్, మార్చి 21 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# మద్యం కిక్కే.. దిక్కు..!



హైదరాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:రాష్ట్ర సర్కారు మద్యం అమ్మకాల ఆదాయంపై ఆశలు పెట్టుకున్నట్టుగా బడ్జెట్ లెక్కలు వెల్లడిస్తున్నాయి. గతేడాది ప్రతిపాదించిన రూ.16 వేల కోట్లకు అదనంగా రూ.1,000 కోట్లు కలిపి మొత్తం రూ.17వేల కోట్లు ఎక్సైజ్ డ్యూటీగా సమకూరుతుందని సర్కారు అంచనా వేసుకుంది. 2020?21లో కరోనాతో నెలన్నర రోజులు మద్యం అమ్మకాలు నిలిచిపోయినా రూ.16 వేల కోట్లు ఎక్సైజ్ డ్యూటీ వచ్చింది. వచ్చే ఏడాది మద్యం అమ్మకాలు మరింత పెరుగుతాయనే అంచనాతో అదనపు ఆదాయాన్ని లెక్క కట్టింది. మిగతా పన్ను ఆదాయాలను పరిశీలిస్తే కేంద్ర పన్నుల్లో వాటాపై రాష్ట్ర ప్రభుత్వానికి ఆశలు తగ్గినట్టు కనిపిస్తున్నా యి. 2020?21లో రూ.16,726 కోట్లు పన్నుల్లో వాటాగా వస్తాయని అంచనా వేసుకోగా.. కేవలం రూ.11,731 కోట్లే?ల అందాయి. దీంతో గతేడాది కంటే తక్కువగా పన్నుల్లో వాటా కింద రూ.13,990 కోట్లను మాత్రమే అంచనా వేసింది. గతేడాదితో పోలిస్తే రూ.2,726 కోట్లు తగ్గించుకుంది. అన్ని రకాల పన్ను ఆదాయం కింద 2020–21తో పోలిస్తే 2021?22 బడ్జెట్లో రూ.7,600 కోట్లు ఎక్కువగానే వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. 2020?21లో పన్నులద్వారా రూ.85,300 కోట్లు సమకూరుతాయని భావించినా.. రూ.76,195 కోట్లే వచ్చాయి. అంచనా కంటే రూ.9వేల కోట్ల వరకు తగ్గాయి. ఈ సవరించిన ఆదాయంతో పోలిస్తే.. రూ.16వేల కోట్లు అదనంగా రూ.92,910 కోట్లు ఈసారి పన్నుల రూపంలో వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. జీఎస్టీ, అమ్మకపు పన్నుల రాబడులు కూడా పెరుగుతాయనే అంచనాతో సర్కారు ప్రతిపాదనలు చేసింది. 2020?21లో జీఎస్టీతో పాటు అమ్మకపు పన్ను కింద రూ.48,895 కోట్లురాగా.. ఈసారి రూ.57,500 కోట్లకు పెంచింది. పన్నేతర ఆదాయంలోనూ భారీ వృద్ధిని ప్రభుత్వం అంచనా వేసుకుంది. ఈసారి ఏకంగా రూ.30వేల కోట్లను పన్నేతర ఆదాయం కింద ప్రతిపాదించింది. 2020?21లో రూ. 30,600 కోట్లు పన్నేతర రాబడుల రూపంలో వస్తాయని అనుకున్నా.. కేవలం రూ.19,305 కోట్లకు మాత్రమే పరిమితమయ్యాయి. అయితే కరోనా నుంచి కోలుకున్నామనే అంచనాతో ఈసారి కూడా రూ.30,557 కోట్లు పన్నేతర ఆదాయం కింద చూపెట్టడం గమనార్హం. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ విషయంగా ప్రభుత్వ అంచనాలు భారీగా ఉన్నాయి. 2021?22లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద ఏకంగా రూ.38,669.46 కోట్లు వస్తాయని అంచనా వేశారు. 2020?21 సంవత్సరానికి గాను ఈ పద్దు కింద రూ.10,525 కోట్లు అంచనా వేయగా.. కేంద్రం ఆ మేరకు నిధులిచ్చింది. ఈసారి అంచనాలు మూడు రెట్లు పెంచడం విశేషం. 2019?20లో కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద వచ్చింది రూ.11,598 కోట్లే.

# సాగర్‌పై కేసీఆర్ నజర్



నల్గొండ, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:నాగార్జునసాగర్ శాసనసభ నియోజకవర్గం ఉపఎన్నికకు షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అభ్యర్థి ఎంపికపై టిఆర్ఎస్ పార్టీ దృష్టి సారించింది. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం మధ్య సమన్వయం తదితర అంశాలపై పార్టీ అధిష్టానం గత కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. ఏప్రిల్ 17వ తేదీన సాగర్ ఉప ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో అన్ని కోణాల్లోనూ లెక్కలు కడుతూ కసరత్తును ముమ్మరం చేసింది. పార్టీ టికెట్ కోసం స్థానికంగా పోటీ పడుతున్న నేతలు, కాంగ్రెస్, బిజెపి తరపున పోటీ చేసే అవకాశమున్న అభ్యర్థులు, వారి బలాబలాలు, నియోజకవర్గంలో సామాజికవర్గాల వారీగా ఓటర్ల సంఖ్యా బలం తదితరాలను ప్రాతిపదికగా తీసుకుని అభ్యర్థిని ఎంపిక చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే నిర్వహించిన అంతర్గత సర్వేల నివేదికల ఆధారంగా సాగర్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితి, టికెట్ ఆశిస్తున్న నేతల బలాబలాలపై లోతుగా అధ్యయనం చేసి అభ్యర్థిని ఖరారు చేయనున్నట్ల తెలిసింది. పార్టీ సంస్థాగత బలం, సామాజిక వర్గాల ఓట్ల సంఖ్య తదితరాల ఆధారంగా అభ్యర్థిని ఎంపిక చేయాలని టిఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలిసింది.. మరో వైపు అభ్యర్థి ఎంపికకు సంబంధించి ఇటీవల నియోజకవర్గానికి చెందిన ముఖ్యనేతల అభిప్రాయాలను కూడా ప్రభుత్వ మాజీ విప్, పార్టీ ఇన్‌చార్జి నేతృత్వంలోని బృందాలు వేర్వేరుగా సేకరించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో 2.16 లక్షల ఓట్లకుగాను బిసి సామాజిక వర్గం నుంచి ప్రధానంగా యాదవులు పెద్ద సంఖ్యలో ఉండగా, రెడ్డి, ఎస్‌టి సామాజిక వర్గాల ఓటర్లు కూడా ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. అభ్యర్థి ఎవరైనా కేడర్ మద్దతు అతనికి పూర్తిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండలాలు, మున్సిపాలిటీల వారీగా త్వరలోనే పార్టీ ఇన్‌చార్జిలను నియమించే అవకాశం ఉంది.టిఆర్ఎస్ పార్టీ సొంత పార్టీ అభ్యర్థి ఎంపికపై కసరత్తు చేస్తూనే విపక్ష పార్టీల అభ్యర్థులపై దృష్టి సారిస్తోంది. సిట్టింగ్ సీటును కచ్చితంగా దక్కించుకునేలా పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి లేదా ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డి, బిజెపి నుంచి నివేదితరెడ్డి లేదా కడారి అంజయ్య యాదవ్ పోటీలో ఉంటే ఎదురయ్యే పరిస్థితులను కూడా టిఆర్ఎస్ బేరీజు వేస్తున్నట్లు తెలిసింది. కాంగ్రెస్, బిజెపి పార్టీ అభ్యర్థులను దృష్టిలో ఉంచుకుని గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థిని నాగార్జునసాగర్‌లో టిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక చేయనున్నారు. స్థానికత, సానుభూతి వంటి నినాదాల నేపథ్యంలో పార్టీ అభ్యర్థి ఎంపికకు సంబంధించి ఔత్సాహికుల (మిగతా 2లో..)

# అసెంబ్లీలో 22న కేసీఆర్ కీలక ప్రకటనలు



హైదరాబాద్,మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ సీఎం కేసీఆర్ ఈ నెల 22న సోమవారం శాసనసభలో పలు కీలక ప్రకటనలు చేసే అవకాశముంది. బడ్జెట్ 2021–22పై శని, సోమవారాల్లో అసెంబ్లీలో అధికార, విపక్ష పార్టీల సభ్యులు చర్చించనున్నారు. తర్వాత సోమవారం మధ్యాహ్నం సీఎం కేసీఆర్ శాసనసభలో బడ్జెట్‌పై ప్రసంగిస్తారు. ప్రతిపాదనలకు సంబంధించి సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. ఇదే సమయంలో పలు కీలక ప్రకటనలు చేయనున్నారని ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ (పీఆర్సీ)కు సంబంధించిన ఫిట్‌మెంట్ శాతాన్ని ప్రకటించే అవకాశం ఉంది. 29 శాతం నుంచి 31 శాతం వరకు ఫిట్‌మెంట్ ప్రకటించే విషయమై పరిశీలన జరువుతున్నట్టు సమాచారం. దీనికితోడు కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడంతో పలు ముందుజాగ్రత్త చర్యలపైనా సీఎం కీలక నిర్ణయాలు వెలువరిస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో వారం రోజులుగా కరోనా కేసులు గణనీయంగా బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో 8వ తరగతి వరకు తరగతి గది బోధనను నిలిపివేసే అంశంపై కేసీఆర్ ప్రకటన చేస్తారని సమాచారం. ఈ విద్యార్థులను వచ్చే విద్యా సంవత్సరంలో ఎలా ప్రమోట్ చేయాలన్న అంశంపైనా స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది.ప్రభుత్వ ఉద్యోగుల పీఆర్సీ ప్రకటనకు నాగార్జునసాగర్ ఉప ఎన్నిక కోడ్ అడ్డంకిగా మారదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) కార్యాలయ వర్గాలు పేర్కొంటున్నాయి. సాగర్ ఉప ఎన్నిక కోడ్ నల్లగొండ జిల్లా పరిధిలో మాత్రమే అమల్లో ఉంటుందని, మొత్తం రాష్ట్రానికి వర్తించదని చెబుతున్నాయి. రాష్ట్రంలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ ముగిసిందని, పీఆర్సీ ప్రకటిస్తే ఓటర్లు ప్రభావితం కావడానికి అవకాశం లేదని అధికారులు అంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సడలించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తే.. ఎన్నికల కమిషన్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. నల్లగొండ ఎమ్మెల్సీ స్థానం ఫలితాలు శనివారం, హైదరాబాద్ ఎమ్మెల్సీ స్థానం ఫలితాలు ఆదివారం నాటికి వెల్లడికానున్నాయి.

# హైదరాబాద్' ఎమ్మెల్సీ పోరులో టీఆర్ఎస్ ఘన విజయం

## పీవీ కుమార్తె గెలుపు



హైదరాబాద్,మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో దాదాపు నాలుగు రోజుల పాటు సాగిన ఉత్కంఠకు తెరపడింది. నువ్వానేనా అన్నట్టు కొనసాగిన మహబూబ్‌నగర్–రంగారెడ్డి– హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం ఎట్టకేలకు తేలింది. ఈహొఎన్నికల్లో తెరాస అభ్యర్థి, మాజీ ప్రధాని పీవీ కుమార్తె సురభి వాణీదేవి విజయం సాధించారు. భాజపా అభ్యర్థి రామచంద్రరావుపై రెండో ప్రాధాన్యతా ఓటుతో ఆమె విజయ'వాణి'గా నిలిచారు. సురభి వాణీదేవికి మొత్తంగా 1,89,339 ఓట్లు వచ్చినట్టుహొఅధికారులు వెల్లడించారు. ఆమె విజయంపై ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది.హొఈ ఉత్కంఠ పోరులో విజయం సాధించిన సురభి వాణీదేవికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను సన్మానించి మిఠాయిలు తినిపించి తమ సంతోషాన్ని పంచుకున్నారు.హొ

**విజయం ఇలా..**

ఈ నెల 14న ఎన్నికలు జరగ్గా.. బుధవారం (ఈ నెల 17న) నుంచి ప్రారంభమైన ఓట్ల లెక్కింపు కొనసాగిన విషయం తెలిసిందే. తొలి ప్రాధాన్యతా ఓట్లలోహొఎవరికీ విజయం దక్కకపోవడంతో మొత్తంగా 91మంది అభ్యర్థుల ఎలిమినేషన్ చేస్తూ వచ్చారు.హొఈ ఎన్నికల్లో వాణీదేవికి తొలి ప్రాధాన్యతగా 1,12,689 ఓట్లు రాగా.. (మిగతా 2లో..)

# పోరాడి ఓడిన.. తీన్మార్ మల్లన్న

## ప్రశ్నించే గొంతుక కు పట్టబద్రుల మద్దతు
## ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకున్న టీఆర్ఎస్
## చివరి వరకూ పోటీనిచ్చిన తీన్మార్ మల్లన్న



హైదరాబాద్,మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రశ్నించే గొంతుకకు పట్టబద్రులు బారీ ఎత్తున మద్దతు ఇచ్చారు. పోరాడి ఓడినా ప్రజాభిమానం సొంతం చేసుకున్నారు స్వతంత్ర అభ్యర్థితీన్మార్ మల్లన్న. నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన తీన్మార్ మల్లన్నకు పట్టబద్రులు బ్రహ్మరథం పట్టారు. అధికార పక్షం అరాచకాలపై గొంతెత్తిన మల్లన్నకు ఓట్లతో మద్దతు తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థికి గట్టి పోటీనిచ్చి ముచ్చెమటలు పట్టించారు. దుబ్బాక, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయాలతో ఊపుమీదున్న బీజేపీ దూకుడుకు సైతం కళ్లెం వేసి మరీ సామాన్యుడి వెన్నుతట్టారు ఇక్కడి పట్టబద్రులు. ఇక కాంగ్రెస్ సోయి లేకుండా పోయింది. టీజేఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన కోదండరాం కూడా వెనకబడిపోయారు. ఎట్టకేలకు అధికార టీఆర్ఎస్ తమ సిట్టింగ్ సీటును అతి కష్టమ్మీద నిలబెట్టుకోగలిగింది. గులాబీ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా మరోమారు విజయం సాధించారు. తీన్మార్ మల్లన్నపై ఆయన గెలుపొందారు.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(An Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా !
జై భీమ్
భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.
అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నాం. సమస్యలు అర్ధం కాని అల్పసంఖ్యాకులు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు. ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాలలో ఏ ఒక్కటి నచ్చినా www.ambedkarrajaneethi.com వెబ్‌సైట్ ద్వారా మీ కుటుంబ సభ్యులందరు మెంబర్స్‌గా చేరండి. సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే సాధించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
కనీసం ఏడు (7) కులాల నుండి 21 మంది ప్రతినిధులతో ప్రతి కమిటీ నిర్మాణం జరుగును.
తెలంగాణ రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయి కమిటీలలో చేరాలని ఆసక్తి ఉన్నవారు
సంప్రదించగలరు.
తెలంగాణ రాష్ట్ర కమిటీ
రాష్ట్ర కన్వీనర్ : డాక్టర్ ఆరికొండ వెంకట రాజయ్య సెల్ 9949012535, 9494512535
అడిషనల్ కన్వీనర్ : అరెపల్లి రాజేందర్ సెల్ : 9440918371
కోశాధికారి : డి. గోవర్ధన్ సెల్ : 9963300551
కో-కన్వీనర్స్
రుంజ ప్రేమ్ కుమార్ సెల్ : 9494447580
పెంద్యాల అనంతయ్య సెల్ : 9849361492
కె. అశోక్ కుమార్ సెల్ : 7207897749
ఉప్పు సత్యనారాయణ సెల్ : 8688300704
మల్లెల రామనాథం సెల్ : 9346939481
డాక్టర్ గుండు కిష్టయ్య ముదిరాజ్ సెల్ : 9948335870
Central Working Committee Members :
టి.జి. రాజా బహుజన IIS-vrs, ప్రొ॥ ఆర్. శ్యాం సుందర్, దూలపల్లి వాణి
నిశాంత్ బహుజన, అరెపల్లి మోహన్, డా॥ ఎస్. వెంకటేశ్వర్లు
నేషనల్ కన్వీనర్ డా॥ కె. శివభాగ్యారావు బహుజన IRS-vrs
అంబేడ్కర్ టి.వి. డైరెక్టర్స్
అరెపల్లి రాజేందర్, జి. చెన్నిబాబు, సయ్యద్ జాబేర్ అహ్మద్
ఎస్. కోటేశ్వరరావు, నాగుల శ్రీనివాస్ యాదవ్, బురాన్ ప్రభాకర్, భీమారావు
జై భీమ్ జై ఫూలే జై భారత్

# దొంగ ఓటు వేసిన తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పై చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సెక్రటరీ, పట్టభద్రుల చీఫ్ ఎన్నికల ఏజెంట్ సంపత్ కుమార్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( ప్రజా పాలన ) : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓటు వేసిన తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దొంగ మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సెక్రటరీ, పట్టభద్రుల చీఫ్ ఎన్నికల ఏజెంట్ సంపత్ కుమార్ విమర్శించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూరు కాంగ్రెస్ ఇంచార్జ్ రమేష్ మహారాజ్ తాండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వరాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు జొన్నల రవిశంకర్ రవిశంకర్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ భీమశంకర్ రఘునందన్ రెడ్డి దోమ సంతోష్ కుమార్ మధు బాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓటు వేసిన తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పౌసుమి బసుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో తాండూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 281 పోలింగ్ కేంద్రంలో తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ దొంగ ఓటు వేశారని పేర్కొన్నారు. తన తోటి కోడలు పేరిట ఉన్న ఓటును చైర్ పర్సన్ వినియోగించు కోవడం సహేతుకం కాదని వివరించారు. తాండూర్ ప్రథమ పౌరురాలుగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్ పర్సన్ దొంగ ఓటు వేయడం అరాచక పాలనకు నిదర్శనమని ఎత్తి చూపారు. తనకు పట్టభద్రుల ఎన్నికల జాబితాలో ఓటు హక్కు లేకున్నా తన తోటి కోడలు ఓటును చైర్పర్సన్ స్వప్న వినియోగించు కోవడం తన పదవికి కళంకమని విమర్శించారు. 283 పోలింగ్ బూతులో 528 వరుస సంఖ్య కు సంబంధించి ఓటర్ జాబితాలో స్వప్న భర్త అశ్విన్ తాటికొండ అనే పేరుతో నమోదు చేయబడింది అని పేర్కొన్నారు. తన తోటి కోడలు పేరు కూడా స్వప్న కావడంతో ఆమె ఓటును చైర్పర్సన్ వినియోగించు కున్నందున ఆమెపై 171 డి 171 ఎఫ్ ఐపిసి సెక్షన్ 5 కింద కేసు బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను దొంగ ఓటు వేసినా కూడా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తో కలిసి తాను ఓటు హక్కు వినియోగించుకున్న ట్లు ఫోటోలు దిగడం అమానుషమని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగబద్ధంగా జరగాల్సిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితంగా రాజకీయ దురహంకారంతో ఎన్నికలు నిర్వహించారడానికి నిదర్శనం అని కొనియాడారు.



## కండ్లపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ నియమాకం

బీరుపూర్, మర్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండలం కండ్లపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీని నియమించారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా చెట్ల శేఖర్ ఉపాధ్యక్షుడిగా ఊరడి రాజేందర్ ప్రధాన కార్యదర్శిగా గంగాధరి మల్లయ్య కార్యదర్శిగా తొగిటి సురేందర్ కోశాధికారిగా పులి కృష్ణారాజు కార్యవర్గ సభ్యులు గంగాధర అంజన్న ఓరుగంటి శంకర్ పర్వతం సత్తన్న భనుక కోమురెల్లి నారపాక రాజు గోపి జాడి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల్ పార్టీ ప్రెసిడెంట్ చేరుపూరి సుభాష్ జడ్పీటిసి పాత పద్మరమేష్ వైస్ ఎంపిపీ బల్మూరి లక్ష్మణ్ రావ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగు జోగిరెడ్డి ప్రధాన కార్యదర్శి నారపాక కమలాకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలి

**రంగారెడ్డినగర్ సెక్టార్ అంగన్ వాడీ సూపర్‌వైజర్ వాణిశ్రీ**



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు ఇవ్వాలని రంగారెడ్డినగర్ సెక్టార్ అంగన్ వాడీ సూపర్‌వైజర్ వాణిశ్రీ అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్ 3 అంగన్‌వాడీ కేంద్రంలో వంటల పోటీలు నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు పోషణపై అవగాహన, శరీర పెరుగుదల లేని పిల్లలను గుర్తించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం సత్యజ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు ఎస్.నీరజ, నసీమాబేగం, కృష్ణకుమారి, సునీత, గౌసియా, ఆశా, నస్రీన్, తల్లులు పాల్గొన్నారు.

# మీర్ పేట్ కమిషనర్ కు వినతి



బాలాపూర్ :( ప్రతినిధి ) ప్రజాపాలన న్యూస్ : ఏవైతే ఆన్లైన్లో కాంట్రాక్టర్ల పనులు తీసుకున్నారో ఆ పనులను వారం రోజులు (ఆగాల్సిందే) ఆన్లైన్లోనే వుచ్చునప్పుడే కార్పొరేషన్ కు సవ్యంగా నిధులు వస్తాయని 9వ డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివ పార్వతి నరసింహ్మ కమిషనర్ కు వినతి సమర్పించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివ పార్వతి నర్సింహ్మా శనివారం నాడు కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు కు ఆ డివిజన్ లోనీ అండర్గ్రౌండ్ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు విడుదలైన 50 లక్షల రూపాయలకు కాంట్రాక్టర్లు ఆ పనులను ఆన్లైన్ లో పెట్టారు. కానీ ఒక గంట మాత్రమే పెట్టడం జరిగింది. దీనివల్ల కాంట్రాక్టర్ల లబ్ధి పొంది, కార్పొరేషన్ నిధులు వృథా అవుతున్నాయినీ అన్నారు. కావున వెంటనే ఏవైతే ఆన్లైన్లో కాంట్రాక్టర్లు ల పనులను తీసుకున్నారో అవి వెంటనే రద్దుచేసి మరల ఆన్ లైన్ లో వర్క్ లను దాదాపు వారం రోజులు ఆన్లైన్ లో పెట్టాలని దీనివల్ల కార్పొరేషన్ నిధులు సవ్యంగా ఖర్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో చేసిన పనులను వెంటనే రద్దు చేయగలరని సవినయంగా అడుగుతూ, కాంట్రాక్టర్లు ఆన్లైన్లో పనులను ఆన్లైన్ లో వారం రోజులు ఉండేటట్లు చేయగలరని కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు,అర్.ఓ అంజన్, పెండ్యాల నరసింహ్మా, శివ పార్వతి నరసింహ్మా, కీసర గోవర్ధన్ రెడ్డి, సోమేశ్, పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం విలువలు తేలియజేయాలి



బీరుపూర్, మర్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి):బీరుపూర్ మండల్ జడ్పీ హైస్కూల్లో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం వ్యాసరచన పోటీలు డ్రాయింగ్ ఆటల పోటీలు నిర్వహించి పోషకఆహారం వాటి విలువల గురించి పిల్లలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఘర్షకుర్తి శిల్ప సూపర్వైజర్ కుసుమ అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

### నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు:మునిసిపల్ ఛైర్మన్ స్వప్న పరిమళ్

తాండూర్,మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: తాండూరు మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్ ఆవేదన వ్యక్తం చేశారు విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన పేరుతో ఓటు ఉండటంతో ఎన్నికల కేంద్రం కు వెళ్లి ఓటు వేశానని ఎవరు అభ్యంతరం తెలపలేదని ఆమె తెలిపారు కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆమె తెలిపారు గ్రాడ్యుయేట్ ఎన్నికలలో తాను ఓటు కోసం అప్లై దరఖాస్తు చేసుకున్నానని ఓటర్ లిస్టులో తన పేరు ఉండటంతో పోయి ఓటు వేశానని ఆమె తెలిపారు కాంగ్రెస్ పార్టీ వారు ప్రతిపక్ష పార్టీ వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ కొందరు ఫిర్యాదు చేశారని అధికారులు ఎవరు తమను సంప్రదించలేదని తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిసిలను చిన్న చూపు చూస్తుంది



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో బిసిలను చిన్న చూపు చూసిందని బిసి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు జి.అయిలయ్య అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్‌లోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సబ్ ప్లాన్ కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా వివిధ కుల వృత్తులతో జీవిస్తున్న బిసి వర్గానికి నిధులు ఇవ్వకపోవడం చాలా భాధకరమన్నారు. బిసి గురుకులాలు బడ్జెట్ కూడా సరిగా లేదని, 50 శాతం ఉన్న బిసిలకు 2 శాతం బడ్జెట్ కేటాయించడం గారడి లెక్కలు చేయడం, బిసి భవనాలకు నిధులు లేక కేటాయించకపోవడంపై ఆయన తీవ్రంగా ఖండించారు. జనాభా ప్రాతిపదిక మీద బిసిల బడ్జెట్ కేటాయించాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ఉన్న బిసి సంఘాలను కలుపుకోని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణగౌడ్, గణేష్‌గౌడ్, బిసి సంఘాల కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కె.మహేష్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



మహబూబాబాద్ జిల్లా/దంతాల పల్లి మండల ప్రజాపాలన:దంతాలపల్లి లో స్వేరోస్ ఆద్వర్యంలో స్వేరోస్ నాయకులు గుండె రామనర్సయ్య స్వేరో జిల్లా జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ అధ్వర్యంలో గురుకుల పాఠశాల సెక్రటరి డాక్టర్ ప్రవీణ్ కుమార్ పై బిజెపి పార్టి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొవాలని దంతాలపల్లి లో తెలంగాణ జాగృతి ,%దీూా% పార్టి వివిధ అనుబంధ సంఘాలు మద్దతు తెలుపుతు దంతాలపల్లి లో రహదారిపై ర్యాలితీసి బండి సంజయ్ దిష్టిబొమ్మను తగులబెట్టి శవయాత్ర చేయడం జరిగింది అనంతరం ప్రవీణ్ కుమార్ చిత్ర పటానికి క్షరాభి షేకం చేయడం జరిగింది ,కావున ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్వేరోస్ జిల్ల అద్యక్షులు జింక లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి క్రాంతి ,తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు ధర్మారపు పవణ్ కుమార్ ,స్వేరో ఇంటర్నేషనల్ రాష్ట్ర నాయకులు దర్శనాల ఉమేష్ స్వేరో, స్వేరో ఇంటర్నేషనల్ భద్రాద్రి జోనల్ అధికార ప్రతినిధి ప్రకాష్ ,%ు+ూా% భద్రాద్రి జోనల్ ప్రధాన కార్యదర్శి ఐనాల పర్శ రాములు ,భద్రాద్రి జోనల్ స్వేరోసర్కిల్ నాయకులు వెంకటేశ్వర్లు గౌతమ్ , జిల్ల ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కంజర్ల కృష్ణమూర్తి చారి




శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ%శీ%లో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ- విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చేరు నియోజకవర్గం కార్యవర్గ సమావేశంలో పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గం అనగా రామచంద్రపురం మండలం, పటాన్చెరు మండలం, జిన్నారం మండలం, అమీన్పూర్ మండలం, గుమ్మడిదల మండలలకు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఎన్నికయ్యారు, కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షుడుగా తనను ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# వాకిటి రామ్‌రెడ్డికి సాహితీ రత్న పురస్కారం




కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన ప్రతినిధి): కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి రంగారెడ్డినగర్‌కు చెందిన అభినవ కవి పుడమి జాతీయ అవార్డు గ్రహిత వాకిటి రామ్‌రెడ్డికి సాహితీ రత్న పురస్కారం అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అబిడ్స్‌లో గల తెలంగాణ సారస్వత పరిషత్‌లో నిర్వహించిన వరకట్న సమస్య దాని పరిష్కారాలు అనే కవి సమ్మేళనంలో ఆయన పాడిన వరకట్నం ఆరని కాష్టం అంశంపై, కన్యాశుల్కాలన్నీ కనుమరుగైపోయి వరకట్నమై నేడు వర్ధిలుచుండే అనే పాటను ఆయన రచించి పాడారు. దీంతో సాహితి కళా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వప్న కిషోర్, సుప్రసిద్ధ కవి, సీనియర్ జర్నలిస్టు కళారత్న బిక్కి కృష్ణ లు ఆయనను అభినందిస్తూ శాలువాతో సన్మానించి మెమోంటోను అందించి సాహితి రత్న పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాహితి రత్న పురస్కారం అందుకున్నందుకు వాకిటి రామ్‌రెడ్డి సాహితి కళా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వప్న కిషోర్, సుప్రసిద్ధ కవి, సీనియర్ జర్నలిస్టు కళారత్న బిక్కి కృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంద చిత్రాల నిర్మాత తుమ్మల పల్లి రామ సత్యనారాయణ, ప్రముఖ సీని దర్శకులు బాబ్జి, రిటైర్డ్ ఐపిఎస్ మల్లెల బాబురావు, సాహితి వేత్త వాసిరెడ్డి మల్లీశ్వరీ, ప్రముఖ కవి ఆలూరి విల్సన్, తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు, జటావత్ మునినాయక్, హాసన్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి: ప్రతిఒక్కరు పోషకాహారం తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి అన్నారు.శనివారం మండలంలోని లోతుకుంటలోని కస్తూర్బ బాలికల పాఠశాలలో సంగెం,నర్సాపురం గ్రామాలలోని అంగన్ వాడి పాఠశాలలో,పోషణ పక్షోత్సవాలలో భాగంగా గర్భిణీలకు పోషకాహారంపై అవగాహన కల్పించి ఆమె మాట్లాడుతూ మంచి పోషక విలువలు గల పోషకాహారం తీసుకోవాలని,గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కావటి మత్స్యగిరి,అంగన్వాడీ టీచర్లు సక్కుబాయ్,ప్రేమలత,ఎండి మున్నీ,గర్భిణీలు,ఆయాలు,సురేష్,కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# సాగర్‌పై కేసీఆర్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

వడపోతను టిఆర్ఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. ప్రధానంగా నలుగురి పేర్లు పరిశీలనలో ఉండటంతో క్షేత్రస్థాయిలో వారికి ఉండే బలాబలాలపైనా వివిధ కోణాల్లో కసరత్తు చేసి వారంలోగా రోజుల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన నాగార్జునసాగర్ స్థానానికి తొలిసారి 2009లో ఎన్నికలు జరిగాయి. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి జానారెడ్డి గెలిచారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సిపిఎం నుంచి టిఆర్ఎస్‌లో చేరిన నోముల నర్సింహయ్య 2014 ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ నుంచి నోముల నర్సింహయ్య 7,771 ఓట్ల మెజారిటీతో విజయబావుటా ఎగురవేశారు. అయితే అనారోగ్యంతో నోముల మృతి చెందడంతో నాగార్జునసాగర్‌లో ఉపఎన్నిక అనివార్యమైంది

# ఇన్నర్ రింగ్ రోడ్డుతో రియల్ బూమ్



హైద్రాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:హైదరాబాద్ మహానగరాన్ని అభివృద్ధి చేయడానికి అవుటర్ రింగ్ రోడ్డుకు 30కిలోమీటర్ల దూరంలో చేపట్టనున్న రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన వెంటనే.. రాష్ట్ర ప్రభుత్వం చకచకా అడుగులు వేస్తోంది. బడ్జెట్‌లో నిధులూ కేటాయించింది. అయితే, అవుటర్ రింగ్ రోడ్డును బడాబాబుల కోసం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ అలైన్‌మెంట్ మార్చారని, అదే బాటలో టీఆర్ఎస్ ప్రభుత్వం సైతం బడా పారిశ్రామిక వేత్తలు, అధికారపార్టీ నేతలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేకూర్చడానికి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్టు విమర్శలూ లేకపోలేదు. ఈ రింగ్ రోడ్డుకు సంబంధించిన అలైన్‌మెంట్, డిజైన్లు, మ్యాపులను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడంతో పాటు పార్లమెంట్‌లోనూ ఈ రింగ్‌రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. పార్లమెంట్‌లో ఆమోదం రాగానే అలైన్‌మెంట్ ప్రాంతాల్లోని భూముల ధరలు అమాంతం పెరిగాయి. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ ప్లాన్(ఎండీపీ)లో భాగంగా అభివృద్ధిని వికేంద్రీకరించాలని ప్రభుత్వం భావించింది. ఉత్తర, దక్షిణ భారతదేశంలోనే హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని కొత్త ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించింది. అవుటర్‌రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టులు, ఫార్మాసిటీ, ఐటీ హబ్, బయోటెక్నాలజి, లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు తయారు చేశారు. వీటితోపాటు ఈ రింగ్‌రోడ్డును అర్బన్‌నోడ్స్, అర్బన్ సెంటర్లకు అనుసంధానం చేయడానికి అలైన్‌మెంట్ సైతం రూపొందించారు.అవుటర్ రింగ్ రోడ్డుకు 30కిలోమీటర్లు, నగరానికి 40నుంచి 50కిలోమీటర్ల దూరంలో రీజినల్ రింగ్‌రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 338కి.మీ పోడవు గల ఈ రోడ్డులో ఇప్పటికే చదును చేసిన, చేయని 58శాతం రోడ్లు ఉన్నాయి. కొత్తగా 42శాతం రోడ్లకు అలైన్‌మెంట్ తయారు చేయాల్సి ఉంది. సంగారెడి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్, ఆమన్‌గల్, యాచారం, కందుకూరు, షాద్‌నగర్, చేవెళ్ల, కంది పట్టణాలను అనుసంధానం చేయనున్నారు. మొదటి దశలో 152కిలోమీటర్లు సంగారెడ్డి నుంచి చౌటుప్పల్, రెండో దశలో 186కిలోమీటర్లు ఆమన్‌గల్ నుంచి కంది వరకు ఉంటుంది. ఎన్‌హెచ్ 65, ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్163, ఎన్‌హెచ్ 765 జాతీయ రహదారులతో రింగ్ రోడ్డు ఏర్పడనుంది.రిజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు నాలుగు లైన్ల రోడ్డు అయితే సుమారు రూ.13వేల కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. భూసేకరణకు సుమారు రూ.3వేల కోట్లు అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.1500కోట్లు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 11వేల ఎకరాల భూములను సేకరించాల్సి ఉంటుందని అంచనా. హైదరాబాద్ నగరానికి మణిహారంలా నిర్మించనున్న రిజినల్ రింగ్‌రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చిన వెంటనే ప్రాథమిక పనులను ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.750కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ఆరేండ్లు పట్టే అవకాశముందని అధికారుల అంచనా.

# ధరణిలో 4.35 లక్షల లావాదేవీలు

హైద్రాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: భూపరిపాలనలో తెలంగాణ నూతన అధ్యయనానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'తెలంగాణ రాష్ట్ర భూమి హక్కులు పట్టదారు పాసుపుస్తకాల చట్టం 2020'ను అమలులోకి తీసుకొచ్చింది. ఆ యజమాన్య హక్కులకు సంబంధించిన చట్టాలు, రికార్డులు గతంలో లోపభూయిష్టంగా ఉండటం వల్ల భూవివాదాలు పెద్ద సమస్యగా తయారయ్యాయి. ఈ పరిస్థితి మారకుండా పల్లెలు ప్రశాంతంగా ఉండాలని ముఖ్యమంత్రి కెసిఆర్ భావించి కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇప్పటికే ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌లు జరగుతుండడంతో భూపరిపాలనలో నూతన శకానికి నాంది పలికింది. ఈ పోర్టల్ సాయంతో ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా, ఎవరైనా తమ భూముల వివరాలు తెలుసుకునేలా ఈ వెబ్‌సైట్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఇప్పటి వరకు ధరణి వెబ్‌సైట్‌ను 2 కోట్ల 17 లక్షల మంది వీక్షించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ విధానం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యం కలిగింది. ఈ ప్రక్రియ చాలా సులభతరం కావడంతో అందులో పారదర్శకత పెరిగింది. దీంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, పాస్ పుస్తకాల జారీ ప్రక్రియ అంతా చకచకా జరుగుతోంది. ఇప్పటి వరకు 3 లక్షల 29 వేల లావాదేవీలు జరగ్గా 1 లక్షా 6 వేల పెండింగ్ మ్యుటేషన్లు పూర్తయ్యాయి. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లలో అవినీతికి ఆస్కారం ఉండకూడదని అధికారుల విచక్షణాధికారాన్ని ప్రభుత్వం తొలగించింది. ఈ నేపథ్యంలోనే పక్కాగా భూరికార్డులు తయారు చేసే లక్ష్యంతో డిజిటల్ విధానంలో సమగ్ర భూ సర్వేను ఈ సంవత్సరం జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సర్వే ఆదారంగా అక్షాంశ, రేఖాంశాలతో సహా స్పష్టమైన హద్దుల వివరాలతో పాస్ బుక్కులను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం వల్ల రికార్డుల వక్రీకరణ (ట్యాంపరింగ్)కు ఎంత మాత్రం అవకాశం ఉండదు. వ్యవసాయ భూముల హద్దులు మాత్రమే కాకుండా, దేవాలయ భూముల, వక్ఫ్ భూముల, అటవీ భూముల ఇతర ప్రభుత్వ భూముల పరిష్కారమవుతాయి హద్దుల వివాదాలు కూడా పరిష్కారం అవుతాయి. ఈ బడ్జెట్ లో సమగ్ర భూ సర్వే కోసం 400 కోట్ల రూపాయలను ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంలో స్వర్ణయుగాన్ని తెచ్చింది. పసి పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల దాకా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు దేశం లో ఇంకే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదుఅసహాయులకు జీవన భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఆసరా పెన్షన్లు అందిస్తోంది.

# ధాక్రే.. బ్యాక్ స్టెప్..!

ముంబై, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:రాజకీయాలు విచిత్రంగా ఉంటాయి. ఒక రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు మరొక రాష్ట్రంలో సహకరించుకోవు. ఇది పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో స్పష్టమవుతుంది. మహారాష్ట్రలో ముఖ్యమంత్రిగా ఉద్ధవ్ థాక్రే ఉన్నారంటే అందుకు కారణం కాంగ్రెస్ సహకరించడమే. అయినా సరే ఉద్ధవ్ థాక్రే మాత్రం కాంగ్రెస్ కంటే తృణమూల్ కాంగ్రెస్ ముద్దయింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికకల్లో శివసేన టీఎంసీకి మద్దతు ప్రకటించడం చర్చనీయాంశంగా మారిందిమహారాష్ట్రలో బీజేపీతో స్నేహం చెడిన తర్వాత హుటాహుటిన ఉద్ధవ్ థాక్రే టెన్ జన పథ్ కు బయలుదేరి వెళ్లారు. కుమారుడితో కలసి సోనియా గాంధీ ఆశీస్సులు తీసుకున్నారు. మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రధాన కారణమనే చెప్పాలి. ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ, తమకు తాము పరిమితులు విధించుకోవడం వల్లనే మహారాష్ట్రలో ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం సజావుగా నడుస్తుంది.అయితే పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో శివసేన పోటీ చేయాలని తొలుత భావించింది. ఇందుకోసం ఒక కమిటీని ఉద్ధవ్ థాక్రే నియమించారు. కమిటీ పశ్చిమ బెంగాల్ లో పర్యటించి శివసేనకు అనుకూలమైన నియోజకవర్గాల జాబితాను కూడా ఇచ్చారు. కానీ చివరిక్షణంలో ఉద్ధవ్ థాక్రే మనసు మార్చుకున్నారు. బీజేపీని అధికారంలోకి రానివ్వకూడదని మమతకు ఉద్ధవ్ థాక్రే మద్దతు ప్రకటించారు.పశ్చిమ బెంగాల్ లో కాంగ్రెస్ పోటీ చేస్తుంది. కమ్యునిస్టులతో కలసి కూటమిగా ఏర్పడి బరిలోకి దిగింది. కాంగ్రెస్ దాదాపు 92 స్థానాల్లో పోటీచేస్తుంది. అయితే పశ్చిమ బెంగాల్ లో శరద్ పవార్ పార్టీ ఎన్సీపీ టీఎంసీతో పొత్తు పెట్టుకుంది. శివసేన మద్దతు ప్రకటించడంతో కాంగ్రెస్ ఒంటరి అయింది. కాంగ్రెస్ గెలవడం కష్టం కాబట్టే తాము మమతకు మద్దతు ప్రకటించామని వీరు చెబుతున్నప్పటికీ మహారాష్ట్రలో కాంగ్రెస్ సహకారం లేకపోతే ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం ఎక్కడన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మొత్తం మీద మిత్రులుగా ఉంటేనే పక్క రాష్ట్రంలో శత్రువులుగా మారుతుండటం పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కన్పిస్తుంది.

# పోరాడి ఓడిన.. తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ఫలితాల అనంతరం తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తన ద్వారా ఫైట్ చేయాలని భావించారని.. అందుకు ఈ ఫలితాలే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీలు ప్రజలకు దూరమయ్యాయని.. ఇప్పటికైనా నేతలు బుద్ధి తెచ్చుకుని ప్రజలకు చేరువ కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇకపై బ్యాలెట్ యుద్ధం చేయబోతున్నానని. ప్రతి గడపకూ పోతానని ఆయన ప్రకటించారు.

# హైదరాబాద్'

# ఎమ్మెల్సీ పోరులో టీఆర్ఎస్ ఘన విజయం

(మొదటి పేజీ తరువాయి)

36,580 రెండో ప్రాధాన్యతా ఓట్లు వచ్చాయి. మొత్తంగా ఆమె 1,49,269 ఓట్లు సాధించారు. వాణీదేవి గెలుపునకు అవసరమైన కోటా రావాలంటే.. ఇంకా 19,251 ఓట్లు రావాల్సి ఉంది. మరోవైపు, చివరగా మిగిలిన ఇద్దరు అభ్యర్థులకూహాకోటాకు అవసరమైన ఓట్లు (1,68,520) రాకపోవడంతో భాజపా అభ్యర్థి రామచంద్రరావు ఎలిమినేషన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. రామచంద్రరావుకు తొలి ప్రాధాన్యతగా లభించిన 1,04,668 ఓట్లలో వాణీదేవికి 40,070 రెండో ప్రాధాన్యత ఓట్లు వచ్చాయి. దీంతో మొత్తంగా ఆమె 1,89,339 ఓట్లు సాధించారు. విజేత అయ్యేందుకుహాఅవసరమైన కోటా ఓట్లుహాకన్నా సురభి వాణీదేవి 20,819 ఓట్లుహా ఎక్కువ సాధించడం విశేషం.హా

**రామచంద్రరావుకు ఓట్లెన్ని?**

మరోవైపు, భాజపా అభ్యర్థిరామచంద్రరావుకు తొలి ప్రాధాన్యత ఓట్లు 1,04,668 ఓట్లు రాగా.. 32898 రెండో ప్రాధాన్యతా ఓట్లు వచ్చాయి. మొత్తంగా ఆయన 1,37,566 ఓట్లు సాధించారు.హాతెరాస శ్రేణులు సరూర్‌నగర్ స్టేడియం వద్దకు చేరుకొని సంబురాలు చేసుకున్నారు.

మూడో స్థానంలో కె.నాగేశ్వర్

ఈ ఎన్నికల్లో ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ 67,383 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. రెండో ప్రాధాన్యత లెక్కింపులో నాగేశ్వర్ నుంచి తెరాసకు 21,259 ఓట్లు రాగా.. భాజపాకు 18,368 ఓట్లు బదిలీ అయ్యాయి.హాతొలి, రెండో ప్రాధాన్యతా ఓట్లలో అన్ని రౌండ్లలోనూ తెరాస ఆధిక్యం కనబరుస్తూ రావడం గమనార్హం.



ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కళాశాల ఆత్మీయ మిత్రుడు మద్దెల శివకుమార్




# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 21, మార్చి 2021

# పట్టాలు తప్పిన పట్టభద్రులు..!

ఓట్లు అమ్ముకోవడమూ, కోట్లు పెట్టి కొనుక్కోవడమూ మనం రుజువుచేయలేని బహిరంగ రహస్య నేరాలు. ఈ కొన్న, అమ్మిన నేరగాళ్లంతా తమ చదువులకు తగినట్టుగా వ్యవహరిస్తామని పట్టభద్రులు కాగానే స్నాతకోత్సవంలో ప్రతిజ్ఞ చేసిన వారే అయి ఉంటారు. ఎన్నికల్లో గెలిచిన వారూ పాత పట్టభద్ర ప్రమాణం మరిచిపోయినట్టే రాజ్యాంగం ప్రకారం వ్యవహరిస్తామని రేపు చేయబోయే ప్రతిజ్ఞనూ మరిచిపోతారు. చదువును కొని, ఓట్లను కొని, సీట్లను కొని ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వాడు దేశాన్ని రాష్ట్రాన్ని, జిల్లాను, నియోజకవర్గాన్ని, గ్రామాన్ని అమ్ముకోకుండా ఉంటాడా? శాసనమండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల్లో ప్రతి వెయ్యి ఓట్లకు యాభై చెల్లకుండా పోవడమేమిటి? ఎంఎల్‌సీ ఓట్ల లెక్కింపు చేస్తున్నవారు, చూస్తున్న వారు ఆశ్చర్యపోయారని పత్రికలు వెల్లడించాయి. ఇది చదివిన వారికి ఆ చదువు కున్న వారి గురించి బాధ, విచారం కలుగకుండా ఉంటుందా? అంకెలు అక్షరాలు ఓటింగ్‌లో వాడడం తెలియని ఈ అంకుళ్లను ఏం చేయాలి? పంతులు గారు బెత్తంతో కొడితేనైనా బుద్ధి వస్తుందంటారా?

నేను ముందే చెప్పినట్టు నిరక్షరాస్యులే విద్యావంతులు. అవును, వారే చైతన్య వంతులు. ఓటరు కార్డు లేకపోతే ఓటువేయకపోతే బతికి ఉన్నట్టు కాదు అని నమ్మే ప్రజాస్వామ్య ప్రియులు అంతగా చదువు రాని ఓటర్లు. వారి ఓట్లతోనే ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి, మారుతున్నాయి. మరి చదువుకున్న వారి గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది? ముందుగా వారు తమ ఓటును నమోదు చేసుకోలేని బద్ధకస్తులు. రెండోది, వారిలో చాలామంది పోలింగ్ నాడు బూత్‌కు వెళ్లకుండా భూతవర్తమాన బూతులతో కాలం గడుపుతుంటారు. లేదా మ్యాచ్ ఫిక్సింగ్ పోటీలే ఎక్కువ అని తెలిసినా నోరెళ్లబెట్టి, ప్యాకేజి తిండి తింటూ, పంచదార నీళ్లు తాగుతూ క్రికెట్ చూస్తూ ఈ దేశం సంగతి నాకెందుకు, నా ఇఎంఐ లకు కావలసిన జీతం వస్తే చాలనుకునే జీతగాళ్లుగా మిగిలిపోతారు. విద్యావంతులైన పట్టభద్రులు పట్టాలు తప్పిపోయారనిపిస్తుంది. పట్టాతో బతుకు భద్రం చేసుకుంటున్నామనుకుంటారు కాని ఎందుకు పనికిరాని ఆలోచనలతో పతనమైపోతున్నారనిపిస్తుంది. చాలా మందికి రూ.2000 నుంచి రూ.10,000 దాకా నోట్లిచ్చి ఓట్లు కొనుక్కున్నారని చాలా వర్గాలలో వినిపిస్తున్నది. ప్రొఫెసర్ నాగేశ్వర్ గానీ ప్రొఫెసర్ కోదండరాం గానీ, తీన్మార్ మల్లన్న గానీ రాణి రుద్రమగానీ లేదా అటువంటి కొందరు నిజమైన స్వతంత్ర అభ్యర్థుల కంటే వీర 'కొంటె' అభ్యర్థులు ఓట్లు కొంటే గెలిచినవారవుతారని, ఓడిపోతే అది వారి వ్యక్తిగత ఓటమి కాదనే తత్వం ప్రస్తుతం బోధపడుతుంది. సరే, ఓట్లు అమ్ముకోవడమూ, కోట్లు పెట్టి కొనుక్కోవడమూ మనం రుజువుచేయలేని బహిరంగ రహస్య నేరాలు. ఈ కొన్న, అమ్మిన నేరగాళ్లంతా తమ చదువులకు తగినట్టుగా వ్యవహరిస్తామని పట్టభద్రులు కాగానే స్నాతకోత్సవంలో ప్రతిజ్ఞ చేసిన వారే అయి ఉంటారు. విచిత్రమేమంటే అట్లా ప్రతిజ్ఞ చేసామని గానీ, ఆ ప్రతిజ్ఞలో ఉన్న విషయంగానీ తెలియని మేధావులే ఎక్కువగా ఉన్నారు. ఎన్నికల్లో పోటీచేసే వారు రాజ్యాంగం ప్రకారం చట్టం ప్రకారం వ్యవహరిస్తామని డిక్లరేషన్లు చేయాలి. తమ చదువులు, నేరాలు, ఆర్థిక వ్యవహారాల చరిత్ర వారే చెప్పుకోవాలి. ఇక వీరిలో గెలిచిన వారు రాజ్యాంగం ప్రకారం వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేయాలి. విచిత్రం కాని సాధారణ విషయమేమంటే వీరంతా పాత పట్టభద్ర ప్రమాణం మరిచిపోయినట్టే రేపు చేయబోయే ప్రతిజ్ఞ కూడా సిగ్గులేకుండా మరిచిపోతారు. పోటీ దశలోనే చట్టాలు, రాజ్యాంగ నియమాలు ఉల్లంఘించే ఈ చదువుకొన్న వారు రాబోయే ఆరేళ్లలో చట్టప్రకారమే వ్యవహరిస్తారని అనుకుంటే గొర్రె నక్కలను తోడేళ్లను నమ్ముకున్నట్టే కాదూ? చదువును కొని, ఓట్లను కొని, సీట్లను కొని ప్రజాప్రతినిధిగా ఎన్నికైన వాడు దేశాన్ని రాష్ట్రాన్ని, జిల్లాను, నియోజకవర్గాన్ని గ్రామాన్ని అమ్ముకోకుండా ఉంటాడా? మనం నమ్ముకుని గెలిపించిన వారు దేశాన్ని అమ్ముకుని బతకడం మనం చూడడం లేదా? మీరు నమ్ముతారు. వారు అమ్ముతారు. ఇక మీరే అమ్ముకుంటే వారెందుకు అమ్ముకోరు? ఇదంతా అమ్ముకునే విద్యావంతులైన ఓటర్ల గురించి. ఇక ఓటు వేయడం అంటే ఏమిటో తెలియని వారిగురించి ఏం చెప్పేది? బహుశా ప్రతి గ్యాడ్యుయేషన్ కోర్సులో మొదటి పాఠం ఒరే సన్నాసుల్లారా ఓట్ల వేసే పద్ధతి ఇదిరా అని తిట్టి పాఠం చెప్పాలి. అర్థం కాకపోతే బెత్తంతో కొట్టి మరీ చెప్పాలి. జర్నలిస్టు మిత్రుడు ఒకరు శాసనమండలి పట్టభద్రుల నియోజక వర్గం నుంచి పోటీ చేసాడు. ఓడిపోయాడు. పలకరిద్దామని ఫోన్ చేస్తే ఒకటే నవ్వుతున్నాడు. ఏమిటి సంగతి అని అడిగాను. నేను ఎందుకు ఓడిపోయానో తెలిస్తే మీరూ నవ్వుతారు అన్నాడు. అదేమిటన్నాను. ఆ అభ్యర్థి ఈ విధంగా వివరించాడు."నా సీరియల్ నెంబర్ 16. కనుక మీరు 16 నెంబర్ ఎదురుగా నా పేరు పక్కన గడిలో ఒకటో నెంబరు వేయండి అని నేను ప్రతిచోటా చెప్పాను. ప్రచార ప్రసంగానికి ముందు ఆ తరువాత కూడా చాలా జాగ్రత్తగా ఈ వాక్యాన్ని చెబుతూనే ఉన్నాను. ఒక్కో సందర్భంలో నమూనా బాలెట్ చూపుతూ ఏ విధంగా ఓటు వేయాలో కూడా చెప్పాను". బాగానే ఉంది కదా మరెందుకు ఓడిపోయావు బ్రదర్ అని నేను మళ్లీ అడిగాను. అక్కడే ఉంది రహస్యం అని మళ్లీ నవ్వాడు. బ్యాలెట్ పత్రంలో నా సీరియల్ నెంబరు, నా పేరు ముందు 16 అని నెంబరు వేసారు చాలామంది చదువుకున్న ఓటర్లు, అని మళ్లీ పగలబడి నవ్వాడు. అంటే ఈ అభ్యర్థిని గెలిపించాలనుకుని కష్టపడి ఓటు నమోదుచేయించుకుని, బూతు వెతుక్కుని లోపలికి వచ్చి చాంతాడంత బ్యాలెట్ పేపర్లో నెంబరు వెతుక్కుని దాని ముందు 16 నెంబర్ వేసారన్నమాట. అంటే పదహారో ప్రాధాన్యత ఓటు ఇచ్చారు. అంటే ఈయనకన్న పదిహేను మంది అభ్యర్థులకు గెలిచే ఓట్లు రాకపోతే ఈయనగారి ఓటు లెక్కిస్తారు. కనుక గెలిచే ప్రసక్తే లేదు. ఓటు చెల్లకుండా పోదు కాని పనికి రాకుండా పోతుంది.ంగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓట్ తెలియని విద్యావంతులను ఓటేయడం రాని... అని తిట్టాలనిపిస్తుంది. కాని సభ్యత సంస్కారం అడ్డువచ్చి కలం మూసుకుంటున్నాను. కొందరు రైట్ గుర్తు పెట్టారట. మరికొందరు సంతకం పెట్టారట. ఇంకొకడు చుక్కలు పెట్టాడు. నెంబర్ వేసిన వాడికన్న వీరు గొప్ప దద్దమ్మలు. ఎందుకంటే ఈ ఓట్లు చెల్లకుండా పోతాయి. ఇవన్నీ విన్న ఒక మేధావి ఒక సలహా ఇచ్చాడు. 'సార్ తెలియని వారిన పట్టుకుని తిట్టడం సరికాదు. చుక్క పెట్టినా సంతకం పెట్టినా, గీత పెట్టినా సరే ఓటును మొదటి ప్రాధాన్యం ఓటుగా పరిగణించాలని చట్టాన్ని సవరించాలి' అన్నాడు. ఓటు వేసే విధానాల్లో పార్టీ గుర్తుమీద ముద్ర వేయడం ద్వారా అభ్యర్థికి ఓటు వేయడం అనేది చాలా సులువైన విధానం. కాని ఇదీ రాని వారు వేలాది మంది. అవన్నీ చెల్లకుండా పోయే ఓట్లు. వీటికి తోడు మేధావులు వేసే నోటా ఓట్లు కొన్ని. ఈ రెండూ కలిపితే గెలిచిన అభ్యర్థిని ఓడించేన్ని ఓట్లవుతాయి. ఓడిన వాడు అయ్యో నేనే గెలిచేవాడినే అని ఏడుస్తూ ఉంటాడు. ఒక రాజ్యసభ స్థానాలకు ఓట్లు వేసే ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీలు కూడా తత్తరపడి ఓట్లు పాడు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. పట్టభద్ర, పంతుళ్ల స్థానాలకు పోటీచేసేవారిలో ప్రాధాన్యతా క్రమంలో చాలామంది అభ్యర్థులకు ఓటు వేసే విచిత్ర అద్భుత అవకాశం ఈ ఎన్నికల్లో లభిస్తుంది. హాయిగా పది మంది కన్న ఎక్కువ మిత్రులకు ప్రాధాన్యతా అంకెలు వేస్తే ఓట్లు వేసుకోవచ్చు. కాని ఆ విషయం తెలియదు చాలామందికి. ఈ ఓటు వేయడం తెలియని పెద్దల్లో ఎంపీలు కూడా ఉంటారు. బిల్లుల మీద పార్లమెంటు సభ్యులు ఓటు వేయించు కొమ్మని అడగరు. అడిగినా రాజ్యసభలో చైర్మన్, ఉపాధ్యక్షుడు అంగీకరించాడు. ఐసావిట్, నోసావిట్ అంటూ డెమాక్రసీని చంపేస్తారు. ఒకవేళ ఓటింగ్ కు ఒప్పుకుంటే మహా ఘనత వహించిన ఎంపీలకు కూడా ఓటు వేయడం రాదని తెలుస్తుంది. వారి ఓటు చెల్లకుండా పోయిందని ఎన్ని సార్లు మనం పత్రికల్లో చదవలేదు? పట్టాలు పుచ్చుకుని కూడా బతుకు రైలు పట్టాలు ఎక్కలేని వారు పట్టాలు తప్పిన వారు. పట్టభద్ర ఓటర్ల తీరు ఇలా ఉంటే గెలిచే వారు ఏ మార్గాలు అనుసరిస్తారో మనం ఊహించవచ్చు. వీరు పట్టాకు తగని పట్టభద్రులు. పట్టాలు తప్పిన ఓటర్లు. ప్రజాస్వామ్యాలను పట్టు తప్పిస్తారు. భ్రష్ట ప్రజాస్వామ్యాలను పుట్టిస్తారు.

## సరుకులు కొండెక్కే..

సరుకులు కొండెక్కే
మనసులో మంటక్కే
ఆకాశంలో ధరలు
అందని వనరులు
పెరగని జీతాలు
మారని తలరాతలు
అటకెక్కిన ఆదాయం
ఆపదలో బతుకులు
ఉప్పు పప్పు కొనలేం
చప్పిడి కూడు తినలేం
రాకెట్ వేగంతో నూనెలు
గుదిబండలా గ్యాస్ బండలు
పొయ్యి వెలగదు
కడుపు మంట చల్లారదు
నిత్యావసరాలు అందని ద్రాక్షలా
ఆదాయాలు పాతాళంలో
సామాన్యుడి బ్రతుకులు సంతలో
రోజువారి వేతనం
ఇంటిలో తిండికే సరిపోలేదు
రోగాలు వస్తే ఎట్లా
చుట్టాలు వస్తే అప్పులే
సగం కడుపుకే తిండి
కాయకష్టం ఎట్లా చేస్తాం
పరిగెత్తుతున్న పెట్రోలు
మండుతున్న డీజలు
మరుగున పడుతున్న వాహనాలు
చాలీచాలని జీతాలు
త్రిశంకు స్వర్గంలా ప్రభుత్వాలు
ప్రైవేటు బ్రతుకులు
ముసలివాడి నడకలు
బారెడు చాకిరీ
బెత్తెడు జీతాలు
వైకుంఠపాళి ఆటలు
జీవిత చదరంగంలో
ముందుకు సాగని బతుకులు.

...బ

# పోరాడదాం.. సమాన హక్కుల సాధన కోసం..

పోరాటాల ద్వారా మహిళలు కొన్ని హక్కులు సాధించుకున్నారు. వారి పని పిరిస్థితులు కొంత మేరకు మెరుగుపడ్డాయి. కానీ పితృస్వామ్య విలువలు మహిళల పనిని తక్కువగానే చూస్తున్నాయి. అసమాన వేతనాలు, ఇతర వివక్షతలు ప్రపంచ వ్యాప్తంగా ఈనాటికీ ప్రభావం చూపుతూనే వున్నాయి. నయా ఉదారవాద విధానాలు అమలవుతున్న నేటి తరుణంలో...కార్మికులు, ఇతర కష్టజీవులపై జరుగుతున్న దాడుల దుష్ఫలితాలను మహిళలే ఎక్కువగా భరించాల్సి వస్తోంది. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళల పరిస్థితి మరింత దిగజారింది. కుటుంబం, పిల్లల సంరక్షణకు మహిళల పాత్రను పరిమితం చేసే తిరోగమన, పితృస్వామ్య విధానాలను బిజెపి ప్రచారం చేస్తోంది. స్నేహితులను, జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే హక్కు, తమకు నచ్చిన దుస్తులు ధరించే హక్కు, తమకు నచ్చిన విధంగా జీవించే హక్కు.. వంటివన్నీ మితవాద శక్తుల దారుణ దాడులకు గురవుతున్నాయి. మహిళలపై హింసాత్మక ఘటనలు నానాటికి పెరుగుతున్నాయి. 2019-20 ప్రపంచ లింగ అసమానతల సూచీలో భారత దేశ స్థానం మరింతగా దిగిపోయింది. 2018లో 153 దేశాలను పరిశీలించగా మన దేశం 112వ స్థానంలో వుంది. ప్రపంచ ఆర్థిక ఫోరమ్ రూపొందించిన ఆర్థిక లింగ వివక్షత గణాంకాల సూచీలో మన దేశ స్థానం గడిచిన 14 సంవత్సరాల్లో దారుణంగా పడిపోయింది. 2006లో 110వ స్థానంలో వుండగా 2020 నాటికి 149వ స్థానానికి పడిపోయింది. మహిళల ఆర్థిక అవకాశాలు ప్రపంచంలోకెల్లా మన దేశంలో అత్యంత అథమ స్థాయిలో వున్నాయి. ప్రపంచ బ్యాంకు వెలువరించిన గణాంకాల ప్రకారం 2020 జూన్ నాటికి భారత దేశంలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం దక్షిణ ఆసియాలోనే అత్యంత తక్కువ స్థాయిలో వుంది. 1990లో 30.3 శాతం నుంచి 2020 నాటికి 20.3 శాతానికి దిగజారింది. పాకిస్తాన్ (22.2 శాతం) కన్నా, ఆఖరికి ఆఫ్ఘనిస్తాన్ (21.8 శాతం) కన్నా కూడా తక్కువగా వుంది. అంటే భారతదేశంలో మహిళలు పనిచేయడం లేదని కాదు. దీనర్థం మహిళల పని విలువ తగ్గిపోతోందని. లేదా వారికి తక్కువ వేతనం చెల్లిస్తున్నారని. మహిళల ఉద్యోగిత తగ్గడంతో 'చెల్లించే పని' నుంచి 'చెల్లించని పని'కి వారు మళ్లుతున్నారని ప్రసిద్ధ ఆర్థికవేత్త జయతీ ఘోష్ అంటున్నారు. ఇళ్లల్లో చేసే పనిని 'పని'గా లెక్కించడంలేదు. ఆహార సేకరణ, కట్టెలు తేవడం, పశుపోషణ, నీళ్లు మోయడం, కుట్లు, అల్లికలు, నేత మొదలయినవన్నీ ఇంటి పనిగా పరిగణించడంతో పనిగా నమోదు కావడం లేదు. ఒఇసిడి (ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ) నివేదిక ప్రకారం భారత దేశంలో మహిళలు ఏ విధమైన వేతనమూ లేని పనిని రోజుకు 6 గంటల పాటు చేస్తారు. కానీ పురుషులు రోజులో 52 నిముషాలు మాత్రమే అటువంటి పని చేస్తారు. మహిళలు చేసే ఇంటి పని, ఇతర గుర్తింపు లేని, తక్కువగా అంచనా వేసే పనులను లెక్కలోకి తీసుకుంటే...దేశంలోని మొత్తం పనిలో పురుషుల భాగస్వామ్యం 79.8 శాతం వుండగా మహిళలది 86.2 శాతం వుంటుందని పరిశోధకుల అంచనా.అయితే మహిళలు చేసే ఇంటి పనికి గుర్తింపు లేకపోవడం అన్నది అక్కడికే పరిమితం కాలేదు. వారు ఇళ్లలో చేసే పనికి విలువ లేకపోవడం వలన.. ఆ పనిని బయట సమాజం కోసం చేసినప్పుడు కూడా... తక్కువగానే లెక్కిస్తున్నారు. వారు ఇంటి బయట చేసే ఇటువంటి పనులకు అత్యంత తక్కువగా చెల్లిస్తున్నారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వమే మహిళల పనికి తక్కువ




విలువ చెల్లిస్తోంది. లక్షలాది మహిళలు స్కీమ్ వర్కర్లుగా, ఐసిడిఎస్, ఆశ, యుఎస్‌హెచ్‌ఎ, ఎన్‌హెచ్‌ఎం, మధ్యాహ్న భోజన కార్మికులుగా నియమితు లవుతున్నారు. మహిళలు, చిన్న పిల్లలకు వీరు పోషకాహారాన్ని అందిస్తారు. వారి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఈ పనులు చేస్తున్న వారంతా మహిళలే. కానీ వారికి చెల్లిస్తున్నది గౌరవ వేతనాలు లేదా ప్రోత్సాహకాలు మాత్రమే. వారిని కనీసం కార్మికులుగా కూడా గుర్తించడం లేదు. ఇంటి పనులకు కొనసాగింపుగా వారు సమాజానికి చేస్తున్న 'సేవ'గానే చూస్తున్నారు.ప్రపంచంలోకెల్లా భారత దేశం లోనే స్త్రీపురుషుల మధ్య వేతన వ్యత్యాసం చాలా అధికంగా వుంది. సగటున చూసుకుంటే పురుషులకు చెల్లించే వేతనాల్లో మహిళలకు రెండు వంతులే చెల్లిస్తున్నారు. వ్యవసాయ రంగంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. మహిళలు మన వ్యవసాయానికి వెన్నెముక వంటి వారు. వ్యవసాయానికి సంబంధించిన అనేక పనులు చేస్తారు. పశుపోషణ, కోళ్ల పెంపకం, అటవీ ఉత్పత్తుల సేకరణ వంటివి చేస్తారు. గ్రామీణ భారతదేశంలో 73 శాతం శ్రామిక మహిళలు వ్యవసాయక పనులపైనే ఆధారపడుతుంటారు. కానీ వ్యవసాయ రంగంలో వారి పనికి గుర్తింపు లేదు. వారిని రైతులుగా గుర్తించడంలేదు. మహిళలను, వృద్ధులను నిరసన ప్రదర్శనల దగ్గర ఎందుకు అనుమతిస్తున్నారంటూ...మన ప్రధాన న్యాయమూర్తి ఇటీవల వేసిన ప్రశ్నలో కూడా...ఈ పితృస్వామ్య భావనే గోచరిస్తోంది. ఎటువంటి జీతమూ అందని చాకిరి కేవలం భారత మహిళలకే పరిమితం కాలేదు. ప్రపంచ వ్యాప్తంగా అటువంటి పరిస్థితి వుంది. మహిళలు ఇంటి పనికి కేటాయించే సమయం మగవారికన్నా ఎన్నో రెట్లు ఎక్కువగా వుంది. లింగ సమానత్వం వున్న దేశాలలో ఒకటిగా పరిగణించబడుతున్న నార్వే... 2020 ప్రపంచ లింగ అసమానతల సూచీలో రెండవ స్థానాన్ని పొందింది. అక్కడ కూడా మహిళలు మగవారికన్నా రెట్టింపు సమయం ఇంటి పని చేస్తారు. జపాన్‌లో ఇది 4 రెట్లు ఎక్కువ. మహిళలు చేసే పనిని తక్కువ చేసి చూడడం అనేది ఇప్పటిది కాదు. సమాజ పరిణామక్రమంలో వ్యక్తిగత ఆస్తి ఏర్పడి, అది తమ వారసులకు చెందాలన్న ధోరణి వృద్ధి చెంది... చారిత్రకంగా పని విభజన జరిగిన క్రమంలోనే మహిళల శ్రమకు పురుషుల శ్రమకన్నా తక్కువ విలువనివ్వడం గమనించవచ్చు. తాము చేసే పనిని పనిగా గుర్తించాలని, తమ పని విలువను తగ్గించకూడదని, తమకు సమాన అవకాశాలు, సమాన వేతనాలు, సమాన హక్కులు కల్పించాలని మహిళలు పోరాటాలు కొనసాగిస్తున్నారు. మహిళలు.. ముఖ్యంగా వివిధ స్కీముల్లో పని చేసే వారు, తమను కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తించాలని, తమ పనికి గౌరవ వేతనం కాదు. కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సమాన వేతనాల కోసం, పిల్లల క్రష్‌ల కోసం, లైంగిక వేధింపులు లేని గౌరవప్రదమైన పని ప్రదేశాల కోసం, సురక్షితమైన సమాజం కోసం పోరాడుతూనే వున్నారు. అదే సమయంలో అనేక సంవత్సరాల పాటు పోరాడి సంపాదించుకున్న కార్మిక హక్కులు, సంఘ నిర్మాణ హక్కు, సామూహిక బేరసారాల హక్కులతో సహా ఎన్నో హక్కులను హరిస్తూ 'లేబర్ కోడ్లు' తీసుకొచ్చారు. ఈ విధంగా కార్మిక వర్గంపై పాలక వర్గాలు చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలలో కూడా భాగస్వాములవుతున్నారు. వివిధ రంగాల్లోని కార్మికోద్యమాలు పిలుపులిచ్చిన సమ్మెల్లో, ప్రదర్శనల్లో లక్షలాది మంది మహిళా కార్మిలకులు, ఉద్యోగులు పాల్గొంటున్నారు.తమను రైతులుగా గుర్తించాలని, భూమిని తమ పేరున రిజిస్టర్ చేయాలని, పురుషులతో పాటు తమకూ రుణ సదుపాయాలు కల్పించాలని మహిళా రైతులు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో తమ ఉనికికే ముప్పు తెచ్చిపెట్టే బడా కార్పొరేట్లకు వ్యవసాయాన్ని అప్పగించే మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలలో, నిరసన ప్రదర్శనల్లోనూ భాగస్వాములయ్యారు.సంపదంతా కొద్ది మంది చేతుల్లో పోగుపడే కార్పొరేట్ల లాభాలకు అండగా నిలిచే మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాల్లో భాగమే ఇవి. ఈ పోరాటాల్లో పెద్ద సంఖ్యలో భాగస్వాములైన మహిళలు వర్గ ప్రయోజనాల కోసం మాత్రమే కాదు. పితృస్వామ్య విలువలను ప్రోత్సహిస్తున్న ప్రస్తుత విధానానికి వ్యతిరేకంగా కూడా పోరాడుతున్నారు. స్త్రీపురుషులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఇటువంటి పోరాటాలను మరింత పెంచాలి. ఇందులో మరింత మంది శ్రామికులు, మహిళలు పాల్గొనాలి. పితృస్వామ్యాన్ని పెంచి పోషించే నయా ఉదారవాద విధానాలను ఓడించి తీరాలి. మహిళలు తమను తాము విముక్తులను చేసుకునేందుకది దోహదపడుతుంది. వారికి సమాజంలో తమదైన స్థానాన్ని కల్పిస్తుంది.

## యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు ఆధీనంలోకి తీసుకున్నలి ఎస్సై ఫణిధర్



మహబూబాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:నెల్లికుదురు మండల కేంద్రంలో నేడు యూత్ కాంగ్రెస్ లీడర్ అసెంబ్లీ ముట్టడికి పిలుపును ఇవ్వడం నేపథ్యంలో ముందు జాగ్రత్త గా యూత్ కాంగ్రెస్ నాయకులు పులి శ్రీను యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ తోపాటు ఆరుగురిని యూత్ కాంగ్రెస్ నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు, సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశామని ఎస్ఐ ఫణిధర్ తెలిపారు.

## తెలంగాణ ఆహార భద్రత నియమాల ఫిర్యాదుల పరిష్కారం

**..జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:జాతీయ ఆహార భద్రత చట్టం 2013 లోని సెక్షన్ 15 , తెలంగాణ ఆహార భద్రత నియమాలను 2017 లోని 4 నుండి 7 నిబంధనల ప్రకారం తెలంగాణ ఆహార భద్రత నియమాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కారం చేయడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అధికారి బి. శేషాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అంగన్ వాడి సెంటర్ లో గర్భిణిలకు, బాలింతలకు చిన్నపిల్లలకు ఇచ్చే పౌష్టికాహారంలో ఏవైన లోపాలు ఉన్న ఏ ఇతర సమస్యలపైన ఫిర్యాదు చేసుకోవాలని పేర్కొన్నారు . ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఇచ్చే కేసీఆర్ కిట్స్ ప్రసవం తరువాత పిల్ల సంరక్షణ కోసం ఇచ్చే డబ్బుల కోరకు ఇతర సమస్యల పైన ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. అదేవిధంగా రేషన్ దుకాణం ద్వారా ఇచ్చే పిడిఎస్ బియ్యం, ఇతర పంపిణి నిత్యవసర వస్తువులు రేషన్ కార్డుల జారీ విషయంలో ఏదైన సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసుకోవాలని తెలిపారు. స్కూల్స్, కాలేజి, హాస్టల్ లో మధ్యన భోజన పథకంలో ఇచ్చే పౌష్టికాహారంలో సమస్యలు ఉంటే ఫిర్యాదులను రాతపూర్వకంగా లేదా వ్యక్తిగతంగా కానీ హెల్ప్ లైన్ కాల్ సెంటర్ల ద్వార లేదా ఇ- మెయిల్ (%ుతీఝ.ఎఅశ్రీ123ఏస్త్రఝఱశ్రీ.ఙశీఎ%) ద్వారా లేదా నేరుగా జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారికి నిర్ణీత కాలంలో తెలిపి సమస్యలు పరిష్కారం పోందవచ్చని ఆయన తెలిపారు.

## సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు:జడ్పి సునీతామహేందర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( ప్రజాపాలన ) : ప్రభుత్వం స్థానిక సంస్థల బలోపేతానికి నిధులు కేటాయించడం హర్షణీయమని జడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్న ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్లో సీఎం కేసీఆర్ మండల, జిల్లా పరిషత్తులకు 500 కోట్ల నిధులు కేటాయించడం చాలా సంతోషించదగిన విషయమని ప్రశంసించారు. ఇప్పటికే మండల, జిల్లా పరిషత్ నుంచి చేయాల్సిన పనులపై నివేదికలు తయారు చేశామని వివరించారు. నిధులు విడుదలైన కొలది పనులు జరుగుతాయని పేర్కొన్నారు.

## కోతుల బెడద నుండి విముక్తి కల్పించండి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( ప్రజా పాలన ) : పంటపొలాలను కోతులు విపరీతంగా నష్టపోతున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీ సమావేశాల ప్రశ్నోత్తరాల సమయంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ పంట పొలాలను రక్షించుటకు మంకీ కోర్టులను ఏర్పాటు చేయాలని సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ తూ వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని ధారూర్, వికారాబాద్ మండలాలకు చెందిన పలు గ్రామాలలో ఇళ్లలోకి దూరి చిన్నారులు వృద్ధులపై దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వివరించారు. రైతుల బాధలను పట్టించుకొనుటకు మంకీ కోర్ట్ ఫుడ్ లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక వికారాబాద్ నియోజకవర్గం కాకుండా పలు నియోజకవర్గాల్లో కూడా కోతుల బెడద ఉందని గుర్తుచేశారు. శాశ్వత పరిష్కారం కోసం కోతుల బెడద నుండి విముక్తి కల్పించాలని సభాముఖంగా సభాపతి దృష్టికి తెచ్చారు.



# విత్తనాలను రైతులకు అందించాలి

**మోమిన్పేట్ మండలంలో 28 వైకుంఠ ధామాలు మంజూరు**
**ఇప్పటివరకూ 15 వైకుంఠధామాలు పూర్తి**
**జిల్లా కలెక్టర్ పౌసుమి బసు**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( ప్రజా పాలన ) : మోమిన్ పేట మండలం, కేసారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న స్మశానవాటిక పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు ఆదేశించారు. శనివారం మోమిన్ పేట మండలంలో కలెక్టర్ పర్యటించారు. మండలంలో మొత్తం 28 స్మశానవాటికలు మంజూరు కాగా, 15 పూర్తి కాబడినవని మిగితా వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వీటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, సర్పంచులను ఆదేశించారు. కేసారం గ్రామంలో అవసరమైన ఇటుక, ఇసుక ఇతర నిర్మాణ సామాగ్రి ఈరోజు డంప్ చేసి స్లాబ్ పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే మోమిన్ పేటలో గల వెజిటబుల్ నర్సరీని సందర్శించారు. టమాటా, మిర్చి నారును పరిశీలించి వాడుతున్న ఎరువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతగి రైతు ఉత్పత్తి దారుల కంపెనీ నిర్వహణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన పంటలకు సంబంధించి దాని తూకం, రకాలకు రసీదు వెంటనే అందించాలని సూచించారు. 80 మంది రైతులకు చెందిన 26 ఎకరాలలో అవసరమైన విత్తనాలు అందించడానికి విత్తన కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. కంపెనీకి రెండు తూకం యంత్రాలు, ఒక ట్రాలీ ఆటోను 5 మెట్రిక్ టన్నుల సమర్థ్యం గలది బ్యాంక్ ఋణం ద్వారా కొనుగోలు చేయాలనీ సూచించారు. ట్రాలీతో పాటు ఒక డ్రైవర్ ను కంపెనీ సభ్యుల కుటుంబం నుంచి వెంటనే నియమించాలని సూచించారు. కంపెనీలో పెద్ద రైతులు కుడా సభ్యులుగా చేరడానికి సమ్మతం తెలుపుతున్నందున వారికి సభ్యత్వం కల్పించాలని తెలిపారు. రైతులు పండించే పంటలను సేకరించిన పిదప గ్రేడింగ్ చేసుకొని వివిధ కంపెనీలకు విక్రయించాలని సూచించారు. ఏప్రిల్ మాసంలో కంపెనీ లెక్కలు ఆడిట్ చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కృష్ణన్ , ఏ పి డి నర్సిములు డి పి ఎం శ్రీనివాస్, సీసీ లు, పి ఆర్ ఏ ఈ ప్రణీత్, కేసారం గ్రామ సర్పంచ్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




## కోటిలింగాలలో హెూటల్ నిర్వహణ టెండర్



వెల్గటూర్, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) : వెల్గటూర్ మండలం కోటిలింగాల దేవస్థానం పరిధిలో ఒక సంవత్సరం కాల పరిమితి పరిమితి కోసం హెూటల్ నిర్వహణ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పదిరె నారాయణరావు ఈ.ఓ మారుతి రావు వారం రోజుఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలప్రకారం హెూటల్ నిర్వహించుకునే హక్కు కాలపరిమితి 1-4ు2021 నుండి 31-3-2022 వరకు వెలములో పొందిన వారికి హక్కు ఉంటుందని తెలియజేశారు. అందుకుగాను ధరావత్తు 200 రూపాయల డి.డిని ఏదేని జాతీయ బ్యాంకు నందు తీసి సీల్డ్ టెండర్ ఫారంకు జతపరచి కార్యనిర్వహణ అధికారికి ఈనెల 27 అందించాలి బహిరంగ వేలం ప్రకటన ఇదే రోజు పదకొండు గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమనిబంధనలు వర్తిస్తాయి పేర్కొన్నారు.

## కల్యాణ మండపం, బతుకమ్మ ఘాటు కు శంకుస్థాపన



వెల్గటూర్, మార్చ్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలం ముత్తనూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం సర్పంచ్ అనుమాల తిరుపతి ఆధ్వర్యంలో ఎం.పి.పీ కున్నమల్ల లక్ష్మి లింగయ్య,జడ్పీటిసి బి సుధారాణి రామస్వామి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు.కల్యాణ మండపానికి రూ.15 లక్షలు, బతుకమ్మ ఘాటు కు రూ.ఐదు లక్షలు,ఓపెన్ జిమ్ము కు రూ.5 లక్షలు చొప్పున నిర్మాణ పనులనుకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంజూరు చేసిన పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇట్టి అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చేయనున్నట్లు సర్పంచ్ అనుమల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలోఎం.పి.పీ కున్నమల్ల లక్ష్మి లింగయ్య,జడ్పీటిసి బి. సుధారాణి రామస్వామి,ఎం.పి.టి.సి అనుమాల మంజుల,ఏ.ఎం.సి చైర్మన్ ఏలెటి కృష్ణరెడ్డి,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పదిరె నారాయణ రావు, ఉపసర్పంచ్ గొల్ల మల్లమ్మ,తె.రా.స మండల అధ్యక్షులు చల్లురి రాంచెందర్ గౌడ్, తె.రా.స యూత అధ్యక్షులు బిడారి తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు అనుమాల రాయమల్లు,మహిళ అధ్యక్షురాలు కన్నం భాగ్య, ద్యావనపల్లి ఎల్లయ్య,గోళ్ళ సత్తయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంధ చెరువు చుట్టూ అలంకరణ

బాలాపూర్ : (ప్రతినిధి) ప్రజాపాలన న్యూస్: చెరువుల సుందరీకరణ లో భాగంగా సంధ చెరువును మరొకసారి సందర్శించి చెరువు చుట్టూ రెండు కిలోమీటర్ల మేర వీధి దీపాలు అదేవిధంగా యువతకు ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంధ చెరువు ను సందర్శించిన మంత్రి నబితా ఇంద్రారెడ్డి,తో పాటు కలిసి మీర్ పేట్ కమిషనర్, ప్రజాప్రతినిధులు శుక్రవారం నాడు సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..... చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రజా అవసరాల నిమిత్తం వీధి దీపాల అలంకరణ, అదేవిధంగా యువతకు ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ యోగా కేంద్రాము , టెన్నిస్ కోర్టు లు నిర్మాణం చేయిస్తానని కాలనీ వాసులకు, పాదచారులకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు సిద్దల లవణ్య బీరప్ప, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి సుమన్ రావు, ఏ ఈ కృష్ణయ్య, డి ఇ సత్యనారాయణ, కార్పొరేషన్ యువజన విభాగ అధ్యక్షులు ముద్ద పవన్ కుమార్, కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్దాల చిన్న బీరప్ప, వేముల నరసింహ్మ, పద్మ భాస్కర్ రెడ్డి, సురేఖ రమేష్, మాజీ సర్పంచి పాండు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు దిండు భూపేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య, మహిళా మణులు, అభిమానులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు





## పోషణ పక్వాడా వినియోగంలోకి తీసుకురావాలిలి సూపర్వైజర్ మల్లేశ్వరి



మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామపంచాయతీ నందు పోషణ పక్వాడా లో భాగంగా పిల్లల తల్లిదండ్రులను గర్భిణీ స్త్రీలను బాలింతలను సమావేశపరిచి ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా మరియు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు పిల్లల తల్లులకు వంటల పోటీ కార్యక్రమం నిర్వహించి ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని గర్భిణీకి ఎంతో ముఖ్యమని రక్తహీనతకు గురికాకుండా ఐరన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల విటమిన్ సి లోపాన్ని అరికట్టడానికి తల్లిదండ్రులకు వివరించారు వివరించారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహార పదార్థాలను తీసుకోవాలని మల్లేశ్వరి సూపర్వైజర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆయాలు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో పోషన్ పక్వాడ ప్రభాత్ పేరి ర్యాలీ




గొల్లపల్లి, మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి):గొల్లపల్లిమండలం లక్ష్మీపురం గ్రామంలో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ప్రభాత్ పేరి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వంటావార్పు మరియు యూనిక్ డీజేబుల్ లబ్ధిదారులకు టీ ఐ డీ కార్డులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దావు మల్లక్క ఉపసర్పంచ్ గుడ్ల నరసయ్య ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి పంచాయతీ కార్యదర్శి రజిత ఏ ఎన్ ఎమ్ చిలుకమ్మ ఆశ కార్యకర్తలు రాధ లక్ష్మి అంగన్వాడీ టీచర్లు స్వప్న తిరుమల లబ్దిదారులు? ప్రజల తది తరులు పాల్గొన్నారు.

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై బిజెపి అణిచిత వాఖ్యలు సరికాదు



మల్లాపూర్ మార్చి 20 (ప్రజాపాలన ప్రతినిధి) మల్లాపూర్ మండలం పాత ధాంరాజ్ పల్లి లో తెలంగాణ గురుకుల కార్యదర్శి మన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో పై భాజపా నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పాత ధాంరాజ్ పల్లి గ్రామంలోని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసిన తెరాస గ్రామ శాఖ అధ్యక్షుడు సుతారి రాజేంధర్,మాల సంఘం అధ్యక్షులు అరిగడ్డి పెద్దులు, అంబెద్కర్ సంఘం నాయకులు అనంతరం బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అరిగడ్డి పెద్దులు మాట్లాడుతూ ప్రవీణ్ అన్న గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన భాజపా నాయకులకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు ఆర్ఎస్ ప్రవీణ్ హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడినట్టు వీడియో మార్ఫింగ్ చేసి కావాలని ఆయనను ఒక్క దోషిగా చూపియాలని అనుకున్నారు ఇలా చేసిన భాజపా నాయకులను ధర్నాలో కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఎస్సీ ఎస్టీలు తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి సుధాకర్,కొత్తూరి భూమయ్య, కొత్తూరి రాజు,నెదురి శంకర్,కోడిచెర్ల గణేష్, అరిగడ్డి నితిన్,మొగిలి రాకేశ్,బైరి రాజేంధర్,దాగేలా నారాయణ తదితరులు పాల్గొన్నారు

# బండి తక్షణమే బహిరంగా క్షమాపణ చెప్పాలి

బాలాపూర్: (ప్రతినిధి) ప్రజాపాలన : బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల బడుగు బలహీన వర్గాల విద్యార్థులను గురుకుల పాఠశాలల ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై ఆరోపణలు చేయడం బండి సంజయ్ కు తగదునీ... కార్పొరేషన్ ఎస్సి సెల్ అధ్యక్షులు గజ్జల రామ చందర్ హెచ్చరించారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టిఆర్ఎస్ పార్టీ ఎస్.సి సెల్ అధ్యక్షులు కార్పొరేషన్ కార్పొరేటర్ గజ్జెలు రామచందర్ ఆధ్వర్యంలో ఐ పి ఎస్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనువెంటనే వెనక్కి తీసుకోవాలని నిరసనగా ధర్నా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం మనస్ఫూర్తిగా ప్రజా ప్రతినిధులు చేశారు. అనంతరం దళిత నేతలు మాట్లాడుతూ...... బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అలా విమర్శించడం మీకు ఎంత వరకు సమంజసమని ముక్తకంఠంతో ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంకితభావంతో దేశంలో మేధావులుగా వెలగాలని తపన పడుతున్న వారిపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలు దళితులను కించపరిచే విధంగా ఉన్నాయని అన్నారు. బండి సంజయ్ తక్షణం బహిరంగ క్షమాపణ చెప్పాలని నిరసన ప్రదర్శించారు. మీర్ పేట్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గజ్జల రామచందర్ మాట్లాడుతూ... గురుకుల విద్యాలయాల ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అహర్నిశలు పనిచేస్తున్న ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారి పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని దళిత సంఘాలు ఖబర్దార్ అని హెచ్చరిస్తున్నారు. అనగారిన వర్గాల గురుకుల విద్యార్థులు అంచలంచలుగా ఎదుగుతున్న విద్యార్థులకు చక్కటి అవగాహన తెలుపుతున్న, దేశంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అబద్ధాలను నిజరూపంలో ఖండిస్తారు అనే భయంతో మీరు



బిజెపి సిద్ధాంతాల అగ్రవర్ణాలకు చెందినవారని అలా విమర్శించడం మంచిది కాదు..... మీరు వెంటనే ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఆర్ఎస్ కె.వి ప్రెసిడెంట్ దాసరి కిరణ్ ,మాదరి శ్రీనివాస్, ఎస్ టి సెల్ ప్రెసిడెంట్ రవి నాయక్, బైగళ్ల ఓంప్రకాశ్,పల్లె జంగయ్యగౌడ్, టీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ సాలయ్య,లప్ప లక్ష్మణ్,దండు మహేందర్,సహదేవ్, రవీందర్ దళిత సంఘాల నాయకులు ప్రభాకర్,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.




**పల్లె ప్రగతి పనుల పురోగతిపై మండల ప్రజా పరిషత్ అధికారులు మరియు మండల ప్రత్యేక అధికారాలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



మేడిపల్లి, మార్చి20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షునిగా దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ జనరల్ సెక్రెటరీగా కూకుట్ల నరోత్తం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా వేముల తిరుపతి రెడ్డి , ఉపాధ్యక్షులుగా పి. సాగర్, ఎం. సురేష్, ఏవి. శ్రీధర్ రావు, కోశాధికారిగా%ూ% ఆర్ యాదగిరి గౌడ్, సహాయ కార్యదర్శులు గా గుత్తి శేఖర్, జి. శివాజీ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎం అశోక్, డి రాజు లు ఎన్నికయ్యారు. క్లబ్బు నలహాదారులుగా కొలనుపాక చంద్రమౌళి, దుపాటి సురేశ్, కంచు శ్రీనివాస్, పల్లా మహేందర్ రెడ్డి, కోడి కంటి శ్రీనివాస్ వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, శ్రీశైలం, రాజు, ముత్యం రెడ్డి, కిశోర్, పల్లె నర్సింగరావు, పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పది

**ఆయుష్ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు**





మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని ఆయుష్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల రాంబాబు పేర్కొన్నారు. శనివారం మధిర వర్తక సంఘం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కందుల వెంకన్న జ్ఞాపకార్థం ఆయన సతీమణి కందుల మల్లమ్మ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుల హేమలత తదితరులు పాల్గొన్నారు. మరియు మధిరలో బంజారా కాలనీ వద్ద అన్నదాన కార్యక్రమం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బంజారా కాలనీ మధిర ఈరోజు అన్నదానం దాతలు సన్నిధానం లక్ష్మీ నరసమ్మ చెడె రామ కోటేశ్వర రావు గారు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన దాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో లో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయం సభ్యులు కృష్ణ ప్రసాద్ సతీష్ ఆలయ కమిటీ సభ్యులు

# వైయస్ షర్మిల టీంకు ప్రజల నుండి విశేష స్పందన



మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: ఏప్రిల్ 9వ తారీకు ఖమ్మం జిల్లాలో వైయస్ షర్మిల పార్టీ ఆవిర్భావ సభకు సన్నాహక సమావేశంలో భాగంగా మధిర మండలంలో విస్తృతంగా వైయస్ షర్మిల టీమ్ పర్యటించడం జరిగింది. అంబేద్కర్ సెంటర్ వద్ద రామకృష్ణ తిలక్ స్వగృహం నందు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం మధిర మండలంలో ఇల్లూరు మహాదేవపురం రాయపట్నం గ్రామాల్లో పర్యటించి జరిగింది . ఈ సందర్భంగా వైయస్ షర్మిల టీంకు ప్రజల నుండి విశేష స్పందన రావడంతో వైఎస్సార్ చనిపోయి 12 సంవత్సరాలు అయినా వైయస్సార్ చేపట్టిన సంక్షేమ పథకాలు నేటికి కూడా ప్రజల్లో సజీవంగా నిలిచి ఆరాధ్యదైవంగా ఉన్నాడు. ఆయన తనయురాలు వైయస్ షర్మిల త్వరలో తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేసే క్రమంలో ఏప్రిల్ 9 వ తారీకున ఖమ్మం బహిరంగసభలో ఆమె పార్టీ ఆవిర్భావాన్ని చేపడతారని ఆసక్తితో ప్రజలు ఎదురు చూస్తున్నారని మండల నాయకులు వేముల లక్ష్మీనారాయణ తెలిపారు. భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి లోటస్పాండ్లో షర్మిలను మర్యాదపూర్వకంగా కలిసి రావడం వైయస్సార్ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని తెలియజేయడం ఆమె ఏర్పాటు చేయబోయే పార్టీ కి సంఘీభావం తెలియజేసినందుకు మధిర నియోజకవర్గ షర్మిల టీం సాదరంగా స్వాగతిస్తున్నది. శీలం వెంకటరెడ్డి గారి నాయకత్వంలో మధిర నియోజకవర్గ షర్మిల టీం కలిసి పని చేసేందుకు సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము


ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


## వై.వి.సుబ్బారెడ్డితో తెలంగాణ వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి చావల అజాద్ చంద్రశేఖర్ భేటీ

మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ తనయురాలు వైయస్ షర్మిల తెలంగాణలో ఏప్రిల్ 9వ తారీకున ఖమ్మం పట్టణంలో బహిరంగ సభ మరియు సభలోనే పార్టీ ఏర్పాటు ప్రకటన ఉంటుందని ఊహాగానాల నేపథ్యంలో తెలంగాణ వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి చావల అజాద్ చంద్రశేఖర్ కృష్ణాజిల్లా అమరావతి తాడేపల్లిగూడెం లోని వై వి సుబ్బారెడ్డి నివాసంలో ప్రత్యేక భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి పలు ఆసక్తికరమైన విషయాలుపై ఆయనతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పూర్తిగా నేను నా వ్యక్తిగతంగా వై.వి.సుబ్బారెడ్డి గారిని కలవడం జరిగింది అని తెలిపారు. వైయస్సార్ కు ఆంధ్రాలో ఎంత క్రేజీ ఉందో., తెలంగాణలో కూడా అంతే ఆదరణ ఉందని ఆయన మరణానంతరం అత్యధికంగా తెలంగాణలోనే ఆయన అభిమానులు ఆయన మరణ వార్త విని ఆగిపోయిన గుండెలె ఎక్కువ అని తెలిపారు. వైయస్సార్ మరణవార్తను తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు తెలంగాణలో జగన్ మోహన్ రెడ్డి గారి పాదయాత్ర కొనసాగింపుగా పాలుపంచుకున్న వైయస్ షర్మిల తెలంగాణలో తెలంగాణ వైఎస్ఆర్సిపి పార్టీని ఏర్పాటు చేయబోతున్న తరుణంలో వైయస్సార్ అభిమానులుగా మేము పూర్తిగా మా మద్దతు తెలుపుతున్నాము. ఆమెతో కలిసి తెలంగాణలో రాజన్న రాజ్యాన్ని నెలకొల్పుతాము అని తెలిపారు



### ఘనంగా న్యాయవాది చావలి రామరాజు జన్మదిన వేడుకలు



మధిర, మార్చి 20, ప్రజా పాలన ప్రతినిధి: , ప్రముఖ న్యాయవాది, నాగవరప్పాడు మాజీ సర్పంచ్ చావలి రామరాజు 50వ జన్మదిన వేడుకలును మధిర కలయిక వాకర్స్ క్లబ్ ఆద్వర్యంలొ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి వాకర్స్ సభ్యులు రామరాజు అనంతరం వాకర్స్ మాట్లాడుతూ రామరాజు గారు సర్పంచ్ . లాయర్ గా అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వారికి వారి కుటుంబానికి ఆరోగ్యం ఆ దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుచున్నాము

## ఘనంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినోత్సవ వేడుకలు



మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: మధిర ఎంబీసీ నియోజకవర్గ ఇంచార్జ్ కంభం శివకృష్ణ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల ఆశ్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు ఈటల రాజేందర్ గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి మూల స్తంభం, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,కష్టాల మూలాల్లో నుండి కదిలి వచ్చిన మానవతావాది ఈటెల రాజేందర్ గారి జన్మదినోత్సవం జరుపుకోవటం సంతోషంగా ఉందని మధిర నియోజకవర్గ ఎంబీసీ,బీసీల తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్,అక్కినపల్లి నాగేశ్వరరావు,నల్లకుంట్ల సాయి ప్రణీత్,బాణాల అశోక్,తోట చందు,ముదిగొండ శ్యామ్ తదితరుల పాల్గొన్నారులి

### మడుపల్లి 5వ వార్డులో సీఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ



మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారి చొరవతో కాసిని వెంకట స్వరాజ్యంకు మంజూరైనా చెక్కును మడుపల్లి తెరాస నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తొగరు ఓంకార్,తెరాస నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిందని వారు తెలిపారు కృష్ణా రావు, గుండాల సరవయ్య, ఐలూరి ఉమా మహేశ్వరెడ్డి,గంగిశెట్టి శ్రీను, బజ్జీల శ్రీను, జల్లా ప్రవీణ్ మరియు మేడికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో కరోన టెస్టింగ్ క్యాంప్



మధిర, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: మాటూరు పేట వైద్యాధికారి ఇ డాక్టర్ వెంకటేష్ గారి ఆదేశాల మేరకు ఈరోజు గవర్నమెంట్ హై స్కూల్ సిరిపురం నందు ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బందికి విద్యార్థులకు కరోనా పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందరికీ నెగిటివ్ వచ్చింది. విద్యార్థులకు %ఃశీఙఱ%19 జాగ్రత్తలపై %ఝంఎ% ప్రాధాన్యతపై ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %వీజూ% ప్రభాకర్ రావు గారు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సలీం, ఆరోగ్య పర్యవేక్షకుడు భాస్కరరావు, ఆశ కార్యకర్తలు శ్రీదేవి, సుజాత, కుమారి పాల్గొన్నారు.

## గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



జన్నారం మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు అరె మల్లేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఆ గ్రామ గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు స్పందించి బాధితుడికి రూపాయలు 35 వేల 216 లను అందజేశారు. సందర్భంగా ఆ గ్రామ గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పురం శెట్టి నాగేష్ అధ్యక్షులు ఆరే యుగంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం బడ్జెట్ సమావేశంలో రూపాయలు 500 కోట్లను కేటాయించకపోవడం ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య సత్యం కస్తూరి దుబ్బయ్య పానుగంటి శ్రీనివాస్ నాగేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపుల్లో కమలం కింగ్..!

ఐదేళ్లలో పార్టీలు మారి తిరిగి ఎన్నికలలో పాల్గొన్న 443 మంది ఎంఎల్ఎల, ఎంపిల ఎన్నికల అఫిడవిట్లను అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫారమ్స్ విశ్లేషించింది. పార్టీలు మారిన ఎంఎల్ఎలు, ఎంపిల ఆస్తులు 39 శాతం పెరిగినట్లు ఎడిఆర్ వెల్లడించడం ప్రజలను నివ్వెరపరుస్తోంది. 2016 నుంచి 2020 వరకు ఇతర పార్టీల నుంచి ఎంఎల్ఎ లు, ఎంపిలు పెద్ద సంఖ్యలో బిజెపి కండువా కప్పుకున్నట్లు ఎడిఆర్ నిగ్గు తేల్చింది. బిజెపిలో 182(44.9 శాతం) మంది, కాంగ్రెస్‌లోకి 38 సభ్యులు (9.4 శాతం), తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌పిపిలో 16 మంది (4 శాతం), జెడి (యు)లో 14(3.5 శాతం), బిఎస్‌పిలోకి 11 మంది (2.7 శాతం) చేరినట్లు ఎడిఆర్ చెబుతోంది.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ విపక్షంలోని ప్రభుత్వాలను కూలదోయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, మేము అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ విష సంస్కృతిని అంతమొందించి రాజకీయాల్లో నూతన ధోరణులను అమలుచేసి చూపిస్తామంటూ 2014 ముందు కమలనాథులు పలికిన మాటలు నీటి మూటలేనని తేలిపోయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులకు తెర తీసి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డదారిలో పడగొట్టి ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ఎన్నికల సంస్కరణలు సూచించే అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫారమ్స్ (ఎడిఆర్) నివేదిక తేటతెల్లం చేసింది. దేశంలో పార్టీ ఫిరాయింపులకు బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుండడంతో కప్పగంతుల రాజకీయాలు పెరిగిపోయి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోందని ఎడిఆర్ నివేదిక అసహనాన్ని వ్యక్తం చేసింది. దేశంలో 2016 –2020 సంవత్సరాల మధ్య 433 మంది పార్టీలు మారినట్లు వీరిలో 405 మంది ఎమ్మెల్యేలు, 12 మంది లోకసభ, 16 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నట్లు నివేదిక తెలిపింది. 2016–2020 మధ్యకాలంలో మధ్యప్రదేశ్, మణిపూర్, గోవా, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు పడిపోవటానికి ఎంఎల్ఎల ఫిరాయింపులే ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది.దేశంలోని వయోజనులైన ప్రజలు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటు హక్కుతో వివిధ రాజకీయ పార్టీల సిద్ధాంతాల, ఎన్నికల ప్రణాళికల ఆధారంగా తమకు నచ్చిన ప్రతినిధులను ఐదేళ్ల నిర్ణీత కాలానికి ఎన్నుకుని చట్టసభలకు పంపుతున్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధుల చేతిలో తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును పెడుతున్నారు. ఐదు సంవత్సరాల కాలానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేస్తూ వారి అభివృద్ధికి పాటు పడాల్సిందిపోయి, తమకు అవకాశాన్ని కల్పించిన పార్టీని నట్టేట ముంచి, తమకు ఓటేసిన ప్రజల అభిప్రాయాలను తుంగలో తొక్కి తమ సొంత ప్రయోజనాల కోసం డబ్బులకు, పదవులకు ఆశపడి యధేచ్ఛగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు.ఐదు సంవత్సరాల కాలంలో 182 మంది ఎంఎల్ఎలు వివిధ రాజకీయ పార్టీలకు రాజీనామా చేసి బిజెపిలో చేరి వివిధ రాష్ట్రాలలో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను కూలదోయడంలో ప్రధాన పాత్ర పోషించారు.2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాషాయ దళం ఫిరాయింపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వాలను అస్థిరపరచడంలో చేయని ప్రయత్నమంటూ లేదు. పార్టీలు మారిన 405 మంది ఎంఎల్ఎలలో 170(42 శాతం) మంది కాంగ్రెస్ పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరిపోయారు. 18 (4.4 శాతం) మంది బిజెపి నుంచి ఇతర పార్టీలలో చేరారు. లోకసభలో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉండి రాజ్యసభలో సంఖ్యా బలం లేకపోవడంతో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించడంలో ఇబ్బందులు తలెత్తడంతో బిజెపి రాజ్యసభలో ఫిరాయింపుల పర్వానికి తెర లేపింది. పెద్దల సభ గౌరవానికి భంగం కలిగించేలా రాజ్యసభలో 16 మంది ఎంపిలు పార్టీలు మారితే వీరిలో 10 మంది బిజెపిలోకి ఫిరాయించడం ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనంగా నిలుస్తోంది. కాంగ్రెస్ నుంచి ఏడుగురు, టిడిపి నుంచి ముగ్గురు, ఎస్‌పి నుండి ఇద్దరు, తృణమూల్ కాంగ్రెస్, జెడి(యు), ఎన్‌సిపి, ఎన్‌పిపి నుంచి ఒక్కొక్కరు పార్టీ వీడారు.2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ముక్త్ భారత్ నినాదంతో అడ్డగోలుగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ అధికారంలో ఉన్న విపక్ష ప్రభుత్వాలను కూలదోయడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 2018లో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన జెడి(ఎస్), కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బిజెపి అనేక ప్రయత్నాలు చేసి తాను అనుకున్నది సాధించింది. అనేక రోజుల పాటు రిసార్టులలో క్యాంపు రాజకీయాలు నడిపిన కమలనాథులు కాంగ్రెస్ జెడి(ఎస్) కి చెందిన 16 మంది ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించడంతో 14 నెలల పాటు కుమారస్వామి నేతృత్వంలో కొనసాగిన సంకీర్ణ ప్రభుత్వం కుప్పకూలిపోయింది. 2018 చివరలో జరిగిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గడ్ రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలలో కాషాయ దండుకు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాలు ఏర్పాటు చేయడంతో బిజెపి కేంద్ర నాయకత్వం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకుడైన జ్యోతిరాదిత్య సింధియాకి కేంద్రమంత్రి పదవి ఆశ చూపి 22 మంది ఎంఎల్ఎల చేత రాజీనామా చేయించడంతో కమల్ నాథ్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల లోపే అధికారాన్ని కోల్పోయింది.జ్యోతిరాదిత్య సింధియాకి రాజ్యసభ సభ్యత్వానికి మాత్రం కల్పించి కేంద్ర మంత్రి పదవికి మాత్రం మొండిచేయి చూపింది. రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా పిసిసి అధ్యక్షుడు సచిన్ పైలెట్ ఉప ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి బిజెపి ప్రభుత్వం పడరాని పాట్లు పడింది. సచిన్ పైలెట్ బిజెపిలోకి వస్తే ముఖ్యమంత్రిని చేస్తామని హామీ ఇవ్వడంతో రాజస్థాన్‌లో కొన్నాళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడింది. బిజెపితో అంటకాగి ముఖ్యమంత్రి పదవిపై కన్నేసిన సచిన్ పైలెట్ కు తోడుగా అనుకున్న సంఖ్యలో ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరడానికి ముందుకు రాకపోవడంతో బిజెపి ఆడించిన నాటకానికి తెరపడింది. 2019 అక్టోబర్ లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి, శివసేన కూటమి మెజారిటీ స్థానాలలో గెలుపొందడం జరిగింది. చెరో రెండున్నర ఏళ్ళు ముఖ్యమంత్రి పీఠాన్ని పంచుకోవాలనే హామీని బిజెపి విస్మరించడంతో శివసేన కూటమి నుంచి వైదొలిగి ఎన్‌సిపి, కాంగ్రెస్ పార్టీలతో కూటమిగా ఏర్పడింది.ఎలాగైనా మహారాష్ట్ర పీఠంపై కూర్చోవాలనే దుర్బుద్ధితో ఎన్‌సిపిలో చీలిక తెచ్చేందుకు బిజెపి విశ్వప్రయత్నాలు చేసింది ఎన్‌సిపి నేత శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ మరికొంత మంది ఎంఎల్ఎలను తమ వైపుకు ఆకర్షించిన బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మెజారిటీని నిరూపించుకోలేక నవ్వుల పాలైంది. అనంతరం శివసేన, ఎన్‌సిపి, కాంగ్రెస్‌లు ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మొన్నటికి మొన్న పుదుచ్చేరిలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చి రాష్ట్రపతి పాలన పెట్టడానికి బిజెపి కారణమైంది. 30 మంది సభ్యులు గల పుదుచ్చేరి అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 14 మంది, ఇరువురు డిఎంకె సభ్యుల సహకారంతో ప్రభుత్వం కొనసాగుతుంటే, నలుగురు కాంగ్రెస్ ఎంఎల్ఎలు ప్రలోభాలతో రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో ప్రభుత్వం కుప్పకూలిపోయింది.అంగట్లో గొర్రెల మాదిరి ఎంఎల్ఎలను, ఎంపిలను కొనుగోలు చేసి ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్న విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలనే సదుద్దేశంతో 1985లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రంలో మొదటిసారిగా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం రూపొందించారు. దీనికి సంబంధించి రాజ్యాంగంలో 10వ షెడ్యూల్ చేర్చారు. ఫిరాయింపుల చట్టంలోని లోపాలను స్వార్థపరులు తెలివిగా ఉపయోగించుకుంటూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నీరుగారుస్తున్నారు. ఆనాడు ఏ సభలలోనైతే పార్టీ ఫిరాయింపులకు ముగింపు పలకాలని చట్టాన్ని తీసుకువచ్చి, పలు సందర్భాల్లో సవరణలు తీసుకువచ్చారో నేడు ఆ సభల సాక్షిగానే పలువురు సభ్యులు పార్టీలు మారుతూ ప్రజాభిప్రాయానికి విలువే లేకుండా చేస్తున్నారు. 2016–2020 మధ్యకాలంలో రాజ్యసభలో 16 మంది ఎంపిలు, లోకసభలో 12 మంది ఎంపిలు పార్టీలు మారడం ఫిరాయింపు రాజకీయాలకు పరాకాష్ఠగా నిలుస్తోంది. నేడు చట్టసభలకు వివిధ పార్టీల తరపున ఎన్నిక అవుతున్న వారిలో పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్లు, సంపన్నులు ఎక్కువ మొత్తంలో ఉంటున్నారు.అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫారమ్స్ (ఎడిఆర్) పార్టీ ఫిరాయింపులకు అనేక రకాల కారణాలు దోహదపడుతున్నట్లు విశ్లేషించింది. ప్రస్తుతం దేశంలో విలువలతో కూడిన రాజకీయాలకు స్థానం లేకపోవడం, డబ్బు అధికారం కోసం తహతహలాడటం, సమర్థత, నిజాయితీ, విశ్వసనీయత కొరవడుట, అధికారాన్ని కానుకగా కట్టబెట్టడం, ధన బలానికి, కండ బలానికి ప్రాధాన్యత పెరిగిపోవడం, చట్టాల ప్రభావం నామమాత్రంగా మారిపోవడం తదితర కారణాలతో పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఎడిఆర్ స్పష్టం చేసింది. రాజకీయ పార్టీలను ఆర్‌టిఐ పరిధిలోకి తీసుకువచ్చి, పార్టీ ఫిరాయించిన వారు వెంటనే ఉప ఎన్నికల్లో పోటీ చేయకుండా, ఎలాంటి అధికార పదవి చేపట్టకుండా నిషేధించాలని ఈ సంస్థ సూచించింది. పార్టీ ఫిరాయింపులకు ఏమాత్రం అవకాశం లేకుండా రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్‌ను సవరించి పార్టీలు మారే ఎంఎల్ఎలు, ఎంపిలపై అనర్హత వేటు వేసే అధికారాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి ఇవ్వాలని ప్రభుత్వాలకు ఎడిఆర్ సూచించిన సవరణలను, సూచనలను కేంద్ర ప్రభుత్వం ఏ మేరకు పరిశీలిస్తుందో వేచి చూడాలి.

# ఏడాదిగా ఆన్ లైనే...

హైదరాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం బాగా పెరుగుతోంది. లోకల్ షాపులు, రిటైలర్ల నుంచి కాకుండా ఆన్‌లైన్ షాపింగ్‌కే కన్జ్యూమర్లు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది కాలంలో దేశంలో షాపింగ్ ట్రెండ్ ఎలా ఉందో లోకల్ సర్కిల్స్ సర్వే చేసింది. కరోనా వలన ప్రజల అలవాట్లు మారాయని ఈ సర్వే పేర్కొంది. లోకల్ మార్కెట్లు, రిటైల్ స్టోర్లు, మాల్స్ తిరిగి ఓపెన్ అయినప్పటికీ ఆన్‌లైన్ షాపింగ్ విధానాన్నే ఫాలో కావాలని ఎక్కువ మంది కన్జ్యూమర్లు చూస్తున్నారు. ఈ సర్వేలో పాల్గొన్న రెస్పాండెంట్లలో సగం మంది గత ఏడాది కాలం నుంచి ఈ?కామర్స్ వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారానే షాపింగ్ చేస్తున్నామని పేర్కొన్నారు. హోమ్ డెలివరీ చేసిన లోకల్ రిటైలర్ల నుంచి కొనుగోలు చేశామని 18 శాతం మంది రెస్పాండెంట్లు పేర్కొన్నారు. 31 శాతం మంది రెస్పాండెంట్లు మాత్రం మాల్స్, మార్కెట్లు, లోకల్ రిటైలర్ల వద్ద షాపింగ్ చేశామని చెప్పారు. 2 శాతం మంది రెస్పాండెంట్లు మాత్రం చెప్పలేమన్నారు.గత 12 నెలల్లో గ్రోసరీ, అత్యవసరమైన ప్రొడక్ట్‌లను ఎక్కువగా కొనడానికి కన్జ్యూమర్లు ఆన్‌లైన్ బాట పట్టారు. సర్వేలో పాల్గొన్న రెస్పాండెంట్లలో 69 శాతం మంది ఈ కేటగిరీ ప్రొడక్ట్‌లను కొన్నామని సమాధానమిచ్చారు. క్లాత్స్, ఎలక్ట్రానిక్ యాక్సెసరీస్ వంటి మీడియం వాల్యూ ప్రొడక్ట్‌లను కొన్నామని 54 శాతం మంది రెస్పాండెంట్లు, గ్యాడ్జెట్లు, వైట్ గూడ్స్, ఫర్నిచర్ వంటి ధర ఎక్కువగా ఉన్న ప్రొడక్ట్‌లను కొన్నామని 32 శాతం మంది రెస్పాండెంట్లు పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో పైన పేర్కొన్న కేటగిరీ ప్రొడక్ట్‌లను ఎక్కువగా కొన్నారని ఈ సర్వే తెలిపింది. 'గత 12 నెలల్లో కన్జ్యూమర్ల అలవాట్లలో మార్పులొచ్చాయి. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విధానాలు పెరగడంతో ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ డివైజ్‌లు, హెడ్‌ఫోన్లు వంటి ప్రొడక్ట్‌లకు ఎక్కువ డిమాండ్ క్రియేట్ అయ్యింది. మాస్కులు, శానిటైజర్లు వంటి పర్సనల్ కేర్, వెల్‌నెస్ ప్రొడక్ట్‌లకు డిమాండ్ పెరగడం చూశాం' అని అమెజాన్ ఉద్యోగి ఒకరు చెప్పారు. ఈ సర్వే ప్రకారం గత ఏడాది కాలంలో అవసరమున్న ప్రతీ ప్రొడక్ట్‌ను ఆన్‌లైన్‌లోనే కొన్నామని 33 శాతం మంది రెస్పాండెంట్లు చెప్పారు. ఖర్చుల్లో 75 శాతం వాటాను మాత్రమే ఆన్‌లైన్ షాపింగ్ కోసం కేటాయించామని 29 శాతం మంది రెస్పాండెంట్లు పేర్కొన్నారు.ఫిజికల్ స్టోర్లతో పోలిస్తే ధరలు తక్కువగా ఉండడం, సేఫ్టీ, ఈజీగా ప్రొడక్ట్‌ను రిటర్న్ చేయగలగడం వంటి కారణాలతో ఈ?కామర్స్ సర్వీస్‌లకు కన్జ్యూమర్లు ఆకర్షితులవుతున్నారని ఈ సర్వే పేర్కొంది. దేశంలోని 358 జిల్లాల్లో నివసిస్తున్న 42 వేల మంది కస్టమర్ల నుంచి 1.3 లక్షల రెస్పాన్స్‌లను లోకల్‌సర్కిల్స్ సేకరించింది. 'కరోనా సంక్షోభం వలన బయ్యర్లు, సెల్లర్లు ఆన్‌లైన్‌కు వేగంగా షిఫ్ట్ అవుతున్నారు. కేవలం మెట్రోలే కాకుండా నాన్ మెట్రోలలో కూడా ఈ ధోరణి పెరుగుతోంది. ఎక్కువ ప్రొడక్ట్‌లు అందుబాటులో ఉండడంతో కన్జ్యూమర్లు ఆన్‌లైన్ షాపింగ్‌కు ఇష్టపడుతున్నారు' అని ఈ?కామర్స్ కంపెనీ స్నాప్‌డీల్ పేర్కొంది. క్వాలిటీ ఎక్కువగా ఉన్న ప్రొడక్ట్‌ల కోసం అధికంగా ఖర్చు చేసేందుకు కస్టమర్లు రెడీ అవుతున్నారని తెలిపింది.

# సర్కార్ ఆస్పత్రుల్లో 57 టెస్టులు ఫ్రీ



అదిలాబాద్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి: ద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న రాష్ట్ర సర్కారు, అత్యాధునిక సేవలను అందుబాటులోకి తెస్తున్నది. 'ప్రైవేట్'లో టెస్టుల పేరిట చేస్తున్న దోపిడీకి చెక్ పెట్టేందుకు జిల్లాకో టీ–డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నది. రూ. 30 లక్షలతో నిర్మించిన ఈ సెంటర్‌లో వైద్యపరీక్షల కోసం అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచారు. ఈ కేంద్రంలో బయోకెమిస్ట్రీ, పాథలాజికల్, మైక్రో బయోలజీకి సంబంధించిన 57 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తారు. సాధారణ రక్త, మల, మూత్ర పరీక్షలతోపాటు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాల నిర్ధారణ, మూత్రపిండాలు, థైరాయిడ్, కొలెస్ట్రాల్, షుగర్, బీపీ వంటి తదితర పరీక్షలను చేయనున్నారు. 25 రోజులుగా ట్రయల్ రన్ చేస్తుండగా, ప్రస్తుతం 25 రకాల పరీక్షలు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని పీహెచ్‌సీల నుంచి ఇప్పటికే నమూనాలు సేకరిస్తున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కేంద్రంలో 24 గంటలపాటు సేవలందించను న్నారు. అర్హులైన ఎనిమిది మంది ల్యాబ్ టెక్నీషియన్లను నియమించారు. వీరు పీహెచ్‌సీల నుంచి వచ్చి శాంపిళ్లను పరీక్షించి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ కేంద్రంలో కిడ్నీ, లివర్ పనితీరు, థైరాయిడ్, సీబీ పీ, సీరం, ఐజీజీ, ఐజీఎం వంటి ఖరీదైన వైద్య పరీక్షలతోపాటు 52 రకాల టెస్టులు నిర్వహిస్తారు. ఆదిలాబాద్ జిల్లాలోని 22 పీహెచ్‌సీల్లో ల్యాబ్‌లు, టెక్నీషియన్లు ఉన్నారు. పీ హెచ్‌సీల్లో అన్ని రకాల వైద్యపరీక్షలు అందుబాటులోకి లేకపోవడంతో దవాఖానలకు వచ్చేవారు పట్టణ ప్రాంతాలకు వచ్చి ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు పరీక్ష కేంద్రాల నిర్వాహకుల అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు.ఆదిలాబాద్ రిమ్స్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన టీ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రోజు 200 వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ట్రయల్స్‌లో భాగంగా జిల్లాలో 14 పీహెచ్‌సీల నుంచి శాంపిళ్లను సేకరిస్తున్నారు. వివిధ రూట్ల నుంచి నమూనాలను సాయంత్రం 4 గంటలకు డయాగ్నోస్టిక్ కేంద్రానికి చేరుకుంటున్నాయి. సెంటర్‌లోని ల్యాబ్ టెక్నీషియన్లు నమూనాలను పరిశీలించి రాత్రి 8 గంటలకు నివేదికలు తయారు చేస్తారు. ఆయా పీహెచ్‌సీల నుంచి వచ్చి శాంపిళ్ల రిపోర్టులు ఆన్‌లైన్‌లో పంపిస్తారు. నివేదికల ఆధారంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు బాధితులకు వైద్యం అందిస్తున్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు అందుతున్నా, నిర్ధారణ పరీక్షలు పూర్తి స్థాయిలో అందుబాటులో లేవు. ఫలితంగా పేదలు ప్రైవేట్ నిర్ధారణ కేంద్రాల్లో అడ్డగోలు ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రైవేట్ వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు దీటుగా అత్యాధునిక వైద్య పరికరాలతో తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నది. త్వరలోనే వీటి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా, ప్రైవేట్‌లో టెస్టుల పేరిట జరిగే దోపిడీకి చెక్ పడనున్నది. ఈ సెంటర్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంలా మారనున్నది. రోగాలబారిన పడే ప్రజలకు ఎంతో మేలు చేయనున్నది.కేంద్రంలో జరిగే ప్రతి పరీక్షలను రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక వైద్య నిపుణులు పర్యవేక్షిస్తారు. ఇందుకు బయోకెమిస్ట్రీ, పాథలాజిస్టు, మైక్రో బయోలజిస్ట్‌లైన వైద్య నిపుణులు హైదరాబాద్ కేంద్రంగా ప్రతి రిపోర్ట్‌ను పరిశీలిస్తారు. వీటిని తిరిగి స్థానిక నిర్ధారణ పరీక్షల కేంద్రానికి నివేదిస్తారు. రోగుల మొబైల్ ఫోన్ లేదా మెయిల్‌కు అటాచ్ చేస్తారు. మాన్యువల్ రిపోర్ట్‌లు అవసరమున్న రోగులు తాము రక్త, మూత్ర నమూనాలు ఇచ్చిన కేంద్రాలకు వెళ్లి తీసుకునే సదుపాయం కల్పించారు.

# కేరళ ఫార్ములాతో యడ్డీకి ఛాన్స్

బెంగళూర్, మార్చి 20, ప్రజాపాలన ప్రతినిధి:భారతీయ జనతా పార్టీకి మోదీ, షాల హయాంలో ఒక సిద్ధాంతం లేదు. ఒక విధానం లేదన్నది మరోసారి స్పష్టమయింది. అందరికీ ఒక రూల్? తమకు అవసరం ఉంటే మరొక రూల్ అనేలా నిర్ణయాలు ఉంటున్నాయి. ఇటీవల కేరళ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మెట్రో మ్యాన్ శ్రీధరన్ పేరును బీజేపీ అధినాయకత్వం ప్రకటించింది. అయితే దీనిపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. శ్రీధరన్ ఎంపిక తప్పు అంటూ కొందరు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.మెట్రో మ్యాన్ శ్రీధరన్ కు ఎనభై ఏళ్లు. ఆయన మొన్ననే పార్టీలో చేరారు. కేరళ బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యారు. అయితే వయసును బూచిగా చూపి ఎల్.కె. అద్వానీ, మురళీమనోహర్ జోషిలను పక్కన పెట్టిన గడ్డం గ్యాంగ్ ఇప్పుడు మెట్రోమ్యాన్ ను ఎలా అభ్యర్థిగా ప్రకటిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఈ విషయంపై పార్టీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సూటిగా ప్రశ్నించడం విశేషం.అయితే కేరళలో బీజేపీ ఎటూ గెలిచే అవకాశం లేదు. అందుకే ఆయనను అభ్యర్థిగా ప్రకటించామని అంతర్గతంగా నేతలకు అధినాయకత్వం సర్ది చెప్పుకోవచ్చు. కానీ భవిష్యత్ లో ఇదే పార్టీకి ఇబ్బందిగా మారబోతుందంటున్నారు. కేరళలో గెలవకపోవచ్చు. శ్రీధరన్ ఆ వయసులో ముఖ్యమంత్రి కాకపోవచ్చు. కానీ పొరుగున ఉన్న కర్ణాటక రాష్ట్ర నేతలు ఊరుకుంటారా? బలంగా ఉన్న యడ్యూరప్ప అస్సలు ఒప్పుకుంటారా? అంటే లేదననే సమాధానమే విన్పిస్తుంది.వచ్చే ఎన్నికల నాటికి యడ్యూరప్పను నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించాలని అధినాయకత్వం నిర్ణయించింది. వయసు రీత్యా ఇక మానుకోవాలని కూడా సూచించింది. అదే యడ్యూరప్ప కు ఇప్పుడు కేరళ ఘటన కలసి వచ్చింది. కర్ణాటకలో బలమైన నేతగా ఉన్న యడ్యూరప్ప



మరికొంత కాలం రాష్ట్ర రాజకీయాలను శాసించాలనుకుంటున్నారు. కానీ అధినాయకత్వం వత్తిడితో ఆయన వచ్చే ఎన్నికల నాటికి తప్పుకోవాలనుకున్నా, కేరళలో బీజేపీ తీసుకున్న నిర్ణయం యడ్డీకి వరంగా మారింది. మరి అధినాయకత్వం కేరళ విషయంలో తప్పు చేసిందా? భవిష?యత్ లో దీనిని అడ్డం పెట్టుకుని అనేక గొంతులు లేవనున్నాయా? అన్నది చూడాల్సి ఉంది

## 'సోనుసూద్'కు స్పైస్ జెట్ వారి అరుదైన గౌరవం సెల్యూట్ అంటూ..!




ఇండియన్ యాక్టర్ సోనూసూద్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇటు సౌత్ అటు ఉత్తరాది ప్రేక్షకులకు సోను బాగా సుపరిచితుడు. కానీ ఎన్నో ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉంటున్న సోను.. 2020 లాక్డౌన్ సమయంలో తనలోని మానవతా వాదిని బయటికి తెచ్చాడు. అంటే అతనిలోని గొప్ప ప్రజాసేవకుడు బయటికి వచ్చాడు. ఇప్పుడు సోనూసూద్ సినీప్రయాణం 2020కి ముందు తర్వాతే అని చెప్పుకోవాలి. ఎందుకంటే లాక్డౌన్ లో సోను చేసిన సేవలు దేశంలో ఎవరూ చేయలేదు. సినిమాల్లో సోను విలన్ రోల్స్ చూసి బయపడిన ప్రేక్షకులు ఇప్పుడు పూలు పరిచి నీరాజనాలు పలుకుతున్నారు. అతను జనాలకు చేసిన సేవలు అలాంటివి మరి. దేశంలో రోడ్డు పక్కన నిలిచిపోయిన పేదల దగ్గర నుండి విదేశాల్లో చిక్కుకుపోయిన ఎన్నో వేలమందిని సోను రక్షించాడు. అందరికి తిండి గుడ్డ ఆశ్రయాలు ఏర్పాటు చేసాడు. ఆపదలో అందరికి అపద్బాంధవుడుగా మారాడు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సోనును కొనియాడుతున్నాయి. తాజాగా సోనుకు అరుదైన గౌరవం దక్కింది. స్పైస్ జెట్ ఎయిర్ లైన్స్ కు చెందిన బోయింగ్ 737 పై సోనూసూద్ పిక్చర్ వేశారు ఆ యాజమాన్యం. సోను చేసిన ఎన్నో సేవలకు.. అలాగే లాక్డౌన్ సమయంలో దేశవ్యాప్తంగా విమానసేవలు నిలిచిపోగా.. సోను స్పైస్ జెట్ వారు కలిసి విదేశాల్లో ఉండిపోయిన ఇండియన్ లను వారి కుటుంబాలకు చేర్చారు. సోనుతో అల్లుకున్న ఎన్నో అద్భుతమైన అభిమానాన్ని ఈ విధంగా చాటు కున్నారు స్పైస్ జెట్ యాజమాన్యం. 'సెల్యూట్ టు సేవియర్ సోనూ సూద్' అంటూ బోయింగ్ పై రాసుకొచ్చారు. సోను సేవలకు కృతజ్ఞతగా ఇలా చేసినట్లు వారు చెప్పుకొచ్చారు. ఇకముందు కూడా ఇలాగే సోనుతో వారితో అనుబంధం కొనసాగాలని వారు కోరుకున్నారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## కాజల్‌తో చిరు రొమాన్స్ ఈసారి ఏమంటారో?!



మెగాస్టార్ చిరంజీవి సరసన -ఖైదీనంబర్ 150 లో కాజల్ కథానాయికగా నటించిన సంగతి తెలిసిందే. అసలు తండ్రి వయసు హీరోతో కాజల్ రొమాన్స్ చేస్తుందా? అంటూ పెదవి విరిచేశారు. వినాయక్ సెలక్షన్ చూశాక.. ఆ ఎంపిక ఏమిటో అని కూడా పెదవి విరిచేశారు. కట్ చేస్తే సినిమా రిలీజైంది. బ్లాక్ బస్టర్ కొట్టింది. ఆ మూవీలో కాజల్ తో చిరు రొమాన్స్ వర్కవుటైంది. అయితే తెరపై ఎక్కడా ఆ ఇద్దరి మధ్యా సన్నివేశాల్లో అసభ్యత అన్నదే కనిపించదు. ఇప్పుడు మరోసారి కాజల్‌తో చిరు రొమాన్స్ చేస్తున్నారు. కొరటాల తెరకెక్కిస్తున్న ఆచార్యలో కాజల్ తో చిరు రొమాన్స్ ఎలా ఉండబోతోంది? అన్న చర్చ మొదలైంది అభిమానుల్లో. కేవలం రొమాంటిక్ సీన్స్ మాత్రమే పెండింగులో ఉన్నాయని తెలుస్తోంది. ఇంతకుముందే మారేడుమిల్లి అడవుల్లో చరణ్ - పూజా హెగ్డే.. చరణ్ - చిరులపై కీలక సన్నివేశాల చిత్రీకరణను పూర్తి చేసారు. ఆ తర్వాత ఖమ్మంలోని బొగ్గు గనుల్లో రామ్ చరణ్- చిరు పై కొన్ని యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కించారని సమాచారం. ప్రస్తుతం చిరు-కాజల్ జోడీపై రొమాంటిక్ సీన్స్ పెండింగ్ అని తెలిసింది. తాజా షెడ్యూల్ కోసం కాజల్ మరోసారి ఆచార్య సెట్లో జాయినవుతున్నారు. ఈ విషయాన్ని కాజల్ స్వయంగా తెలిపారు. నాకు ఎంతో ఇష్టమైన హీరోతో షూటింగ్ చేస్తున్నాను. అది ఎవరో కనిపెట్టండి! అంటూ కాజల్ ఓ ఫోటోని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. చేతికి ఎర్రకం దువా.. ఆ గొలుసులు చూడగానే మెగాస్టార్ ఆచార్య లుక్ ఇదని అర్థ మవుతోంది. డీసెంట్ రొమాన్స్ తో చిరు-కాజల్ జంట మరోసారి ఆడియెన్ ని ఒప్పించాల్సి ఉం టుంది.

## స్టార్ హీరోయిన్‌కు ఉచిత సలహాలు ఎవరిచ్చారంటే..??



ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో ముంబై బ్యూటీ పూజాహెగ్డే హవా మాములుగా లేదు. తెలుగులో వరుసగా భారీ సినిమాలతో బిజీ బిజీగా మారింది. అరవిందసమేత గడ్డల కొండ గణేష్ మహర్షి లాంటి సూపర్ హిట్స్ తర్వాత గతేడాది త్రివిక్రమ్ దర్శకత్వంలో 'అల వైకుంఠపురంలో' సినిమాతో ఇండస్ట్రీ హిట్ అందుకుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో డార్లింగ్ ప్రభాస్ తో రాధేశ్యామ్ అక్కినేని అఖిల్ తో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ రెండు సినిమాలను ఫినిష్ చేసిందట పూజా. అయితే పూజ ఈ మధ్య ఏ సినిమాలో కనిపించినా హిట్టే అనే భావన కలిగించింది. అందుకే అమ్మడిని అంతా గోల్డెన్ హ్యాండ్ అంటూ ఆకాశానికి ఎత్తుతున్నారు. ఇటీవలే మెగాస్టార్ ఆచార్య సినిమాలో కూడా నటించింది. ఈ సినిమాలో రాంచరణ్ జోడిగా నటించింది పూజా. ఆచార్య సినిమా మే 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలా ఉండగా.. పూజా తాజాగా తన తమ్ముడికి సంబంధించిన ఓ క్రేజీ ఇన్సిడెంట్ షేర్ చేసుకుంది. క్యారెవన్ లో ఆమె తమ్ముడు రిషబ్ హెగ్డే.. ఇటీవలే పట్టాపొందిన ఆర్థోపెడిషియన్ ఎలా ఎక్సర్సైజ్ చేయాలో ఉచిత సలహాలు ఇస్తున్నాడు.. అంటూ వీడియో షేర్ చేసింది. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పూజా నటించిన రాధేశ్యామ్ సినిమా జులై 30న రిలీజ్ కానుంది. ఇవేగాక బాలీవుడ్ స్టార్ హీరో రన్వీర్ సింగ్ సరసన 'సర్కస్' కండలవీరుడు సల్మాన్ ఖాన్ తో 'కబీ ఈద్ కబీ దీవాలి' సినిమాలు చేస్తోంది అమ్మడు. వీటితో పాటు దళపతి సినిమాలో కూడా ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తుంది.

## మాస్ డైరెక్టర్‌తో రామ్ కొత్త సినిమా..!



టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని తదుపరి సినిమాల విషయంలో స్పీడ్ పెంచుతున్నట్లే అనిపిస్తుంది. ఎందుకంటే తమిళ డైరెక్టర్ లింగు స్వామితో సినిమా ఫిక్స్ అయినప్పుడే షూట్ లో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నాడు. వచ్చేనెలలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం చేయ నున్నారట. మాస్ కంటెంట్ తో తెరకెక్కనున్న ఈ సినిమాతో మాస్ హీరోగా పేరు తెచ్చుకోవాలని రామ్ తెగట్రై చేస్తున్నాడు. కొన్నేళ్లుగా రామ్ కమర్షియల్ హీరోగా సెటిల్ అవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్ నుండి మాస్ కథలకోసమే ఎదురుచూసి లింగుస్వామి కథను ఓకే చేసాడు రామ్. చివరగా చేసిన రెడ్ సినిమా కూడా మాస్ కంటెంట్ తోనే తెరకెక్కింది. ఎలాగోలా మొత్తానికి ఈ ఏడాది రెడ్ తో మోస్తారు హిట్ అందుకున్నాడు రామ్. ప్రస్తుతం లింగుస్వామి సినిమా కోసం తనను తను సిద్ధం చేసుకుంటున్నాడు. ఇప్పటికే స్క్రిప్ట్ పూర్తయినట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ సరసన హీరోయిన్ కృతిశెట్టి కన్ఫర్మ్ అయింది. శ్రీనివాస్ చిట్టూరి నిర్మించనున్నాడు. ఇదిలా ఉండగా.. రామ్ మరో సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ సినిమా చేయనున్నాడట. ఇటీవలే బోయపాటి చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేసినట్లు ఇండస్ట్రీ టాక్. అసలే మాస్ ఫేమ్ కోసం రామ్ ఎదురుచూస్తున్నాడు. ఇలాంటి టైంలో బోయపాటితో సినిమా అంటే ఫ్యాన్స్ హ్యాపీ అవుతున్నారు. ప్రస్తుతం బోయపాటి బాలయ్యతో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా మేలో రిలీజ్ కాబోతుంది. ఆ సినిమా తర్వాత రామ్ సినిమా స్క్రిప్ట్ పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఈ సినిమాను బిబి3 ఫేమ్ మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తారని సమాచారం.

## సెల్ఫీలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న బన్నీభామ!




అయితే ప్రస్తుతం ఓవైపు తమిళ సినిమా సుల్తాన్ చేస్తూనే మరోవైపు మిషన్ మజ్ను షూటింగ్ లో పాల్గొంటుంది. రేపవలు కష్టపడుతుండటంతో రష్మిక ఖాళీ సమయంలో క్రేజీ పోస్టులు పెడుతూ ఫ్యాన్స్ ను ఖుషీ చేస్తోంది. తాజాగా అమ్మడు కళ్లు మూసుకొని.. వెరైటీ పోజులతో సెల్ఫీలు దిగింది. ఆ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ రష్మిక మందన క్రేజ్ మాములుగా లేదు. ఈ కన్నడభామ 'ఛలో' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అవ్వడంతో తెలుగులో వరుస అవకాశాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఛలో తర్వాత గీతగోవిందం సినిమాతో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. అప్పటినుండి మొన్నటి సరిలేరు నీకెవ్వరూ భీష్మా సినిమాల వరకు వరుస హిట్లు తన ఖాతాలో వేసుకుంది. ఇప్పటివరకు అన్నీ బబ్లీ క్యారెక్టర్స్ చేసిన రష్మిక.. త్వరలోనే పుష్ప సినిమాతో ఓ ఛాలెంజింగ్ క్యారెక్టర్లో కనిపించనుంది. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ - డైరెక్టర్ సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న 'పుష్ప' మూవీలో రష్మిక చిత్తూరు అమ్మాయిగా అలరించనుంది. పక్కా పల్లెటూరు అమ్మాయిగా అదే చిత్తూరు బాషా యాసలో పలకరించేందుకు రెడీ అవుతోంది. అయితే పుష్ప షూటింగ్ దశలో ఉండగానే రష్మిక పలు క్రేజీ ప్రాజెక్టులను లైన్ లో పెట్టేసింది. ప్రస్తుతం అమ్మడికి ఖాళీ టైం లేకుండా చేతినిండా సినిమాలున్నాయి. మరో ఏడాది వరకు షెడ్యూల్ బిజీ అయ్యేలా సినిమాలు క్యూలో పెట్టుకుంది. టాలీవుడ్ శాండల్ వుడ్ కోలీవుడ్ మాత్రమే కాకుండా త్వరలో అమ్మడు.. బాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టనుంది. బాలీవుడ్ యువహీరో సిద్ధార్థ్ మల్హోత్రా డెబ్యూ డైరెక్టర్ శాంతను బాగ్చి కాంబోలో రానున్న 'మిషన్ మజ్ను' సినిమాతో రష్మిక బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనుంది.

## ఇటలీ అందాల నడుమ రాజసూయం



ప్రస్తుతం టాలీవుడ్‌లో అరడజను సినిమాలతో అనసూయ బిజీ. రంగమార్తాండ- థ్యాంక్ యూ బ్రదర్ చిత్రాలతో పాటు రవితేజ హీరోగా తెరకెక్కుతున్న ఖిలాడీలోనూ అనసూయ ఓ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కోసం అనసూయ ఇటలీలో ఉన్నారు. అక్కడ సుందరమైన లొకేషన్లలో ఖిలాడీ చిత్రీకరణ సాగుతోంది. ఇక ఆన్ లొకేషన్ షూట్ గ్యాప్ లో ఇలా అనసూయ ఫోటోషూట్ లో పాల్గొన్నారు. ఇన్ స్టా వేదికగా ఈ స్పెషల్ వీడియోని షేర్ చేయగా క్షణాల్లో వైరల్ అయిపోయింది. ఈ ఫోటోషూట్ నేపథ్యంలో సఖి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ సఖియా చెలియా.. (హిందీ వెర్షన్) ప్లే అవుతోంది. అనసూ య అలా స్టైలిష్ గా వాక్ చేస్తూ వెళుతుండగా కెమెరా ఆ విజువల్స్ ని క్యాప్చర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాల్లో దూసుకెళుతోంది.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989